ANDHRA BHOOMI Phone: Editorial — 74005
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H 309

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

| | స్థానిక ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా | విమానం ద్వారా |
|---|---|---|---|
| సంవత్సరానికి | 40-00 | 44-00 | 50-00 |
| అర్ధ సంవత్సరానికి | 20-00 | 22-50 | 26-00 |
| మూడు నెలలకు | 10-00 | 11-50 | 13-25 |
| ఒక నెలకు | 3-30 | 3-85 | 4-45 |

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం. ప్ర)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి

| | | |
|---|---|---|
| క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు | సెం.మీ. 14 | 3-00 |
| కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు | ,, | 3-00 |
| కంపెనీ మెమొరండం కోర్టు నోటీసులు, కంపెనీ అధ్యయోపన్యాసాలు | సెం.మీ. | 4-00 (సర్‌ఛార్జి అదనం) |

వివరాలకు అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 7 : సంచిక 274 * సికిందరాబాద్ 11-7-1967 మంగళవారం * 6 పేజీలు : 10 పైసలు

# నాగార్జునసాగర్ రెండవదశ నిర్మాణం అనుమతికి షరతు

## నదీజలాల వివాదం పరిష్కరించని పక్షంలో లోక్‌సభకు గైర్‌హాజర్

మైసూరుసభ్యుల బెదరింపు

న్యూఢిల్లీ, జూలై 10 (పి.టి.ఐ)

కృష్ణాగోదావరి జలాలకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించని పక్షంలో మైసూరు నుండి ఎన్ని పైన సభ్యులు [illegible] వచ్చే సమావేశంలో పాల్గొనకూడదు నుండి ఎన్ని పైన కాంగ్రెస్ సభ్యులకు బెదరింపులు వచ్చాయి.

నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై నేడు లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యు. యస్. సమ్మూర్ పై విధంగా ప్రకటించారు.

ఇదే విధంగా జాన్యం కొనసాగించే పక్షంలో ఈ విషయంలో తమ కార్యక్రమాలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వు జారీచేయాలని కోరుతూ మైసూరు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ దరఖాస్తు జారీ చేయవలసి వస్తుందని (శ్రీ సమ్మూర్) అన్నారు.

నదీజలాల వివాదాన్ని పరిష్కారం చేయకుండా జాప్యంచేస్తూ గోదావరిలో మిగులునీటిని మైసూరుకు ఇవ్వకుండా ఉంటూ కేంద్ర ప్రభుత్వం, మైసూరు రాష్ట్రానికి అన్యాయంచేస్తున్నదని ఆయన అన్నారు. ఈ వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి నివేదించాలని ఆయన కోరారు.

## లోక్‌సభలో ఇరిగేషన్ మంత్రి కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 10 (యు.ఎన్.ఐ)

1963లో కృష్ణా గోదావరి జలాల వినియోగంగురించి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు అనుగుణంగాఉంటేనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి అనుమతిఇస్తామని నేడు లోక్‌సభలో [illegible] విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రకటించారు.

ఈ జలాల వినియోగంపట్ల మైసూర్, మహారాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఆందోళనదృష్ట్యా [illegible] ఈ హామీ ఇచ్చారు.

ఈవిషయాన్ని అత్యవసరంగా చర్చిస్తున్నదని, [illegible] లకు, దేశానికి [illegible] నిర్ణయాన్ని [illegible] జరుగుతుందని ఆయన తెలిపారు.

ఇంతవరకు మైసూర్, మహారాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం పట్టులేకుండా చూసినట్టు ఆయన సంఖ్యా వివరాలద్వారా [illegible] పరిచారు.

[illegible] సాంకేతిక అభివృద్ధికి తగినంత కృషి జరగలేదన్న ఆరోపణను ఆయన ఖండించారు.

విద్యుచ్ఛక్తి సరఫరాలో లోపాలగురించి దర్యాప్తు నకు నిపుణులకమిటీని నియమిస్తామని చెప్పారు.

మంత్రి సమాధానం తర్వాత ఆయన మంత్రిత్వశాఖ పద్దులను సభ ఆమోదించినది.

## నేడే నాగార్జునసాగర్ జలాల విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

ముందుని నిర్ణయించిన ప్రకారం నాగార్జునసాగర్ జలాలను రేపే విడుదల చేయగలమని ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రకటించారు.

డెల్టా కాలువ నాయకులు శ్రీ [illegible] మరి ఐదుగురు కలసి ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ఒక ప్రకటనచేస్తూ మంత్రి పై విధంగా ప్రకటించారు. నాగార్జునసాగర్ డామ్‌వద్ద నీటిమట్టం గంటకు 6 అంగుళాల వంతున పెరుగుతున్నదని మంత్రి చెప్పారు. కాలువలలోకి యీనెల 14వ తేదీనుండి నీరు విడుదలచేయగలరనికూడా ఆయన చెప్పారు.

ఈనెల 15వ తేదీలోగా నీరు విడుదల చేయరంటూ వచ్చిన వార్తలను శ్రీ లచ్చన్న సభ దృష్టికి తీసుకువచ్చారు.

## నల్లగొండ జిల్లాలో అతివాద కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలు

పి.సి.సి.అధ్యక్షుడు కాకానివిమర్శ

హైదరాబాద్, జూలై 10 (యు.యస్.ఐ)

నల్లగొండజిల్లాలో కొన్ని ప్రాంతాలలో నక్సల్‌బారీలవంటి పరిస్థితులను అతివాద కమ్యూనిస్టులు సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం నేడు ఆరోపించారు.

వెనకటికి 1948 సంవత్సరంలో అసలంటించిన హింసాకాండను అతివాద కమ్యూనిస్టులు నల్లగొండ జిల్లాలోని మునగాల పరగణాలో గత మూడు నాలుగు నెలలుగా అనుసరిస్తున్నారని ఆయన జారీ చేసిన పత్రికా ప్రకటనలో చెప్పారు.

వారు హింసా కాండకు ముఖ్యంగా గురవుతున్నది కాంగ్రెస్ వాదులు, మితవాద కమ్యూనిస్టులు అ ప్రకటనలో చెప్పారు.

అతివాద కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలకు శ్రీ వెంకటరత్నం తమ ప్రకటనలో ఉదాహరణలిస్తూ వ్యవసాయ కూలీలు కొందరిని తమ భూములు సాగుచేసుకోనివ్వకుండా అటంకపరుస్తున్నారనీ, మరికొందరిని సాంఘిక బహిష్కరణకు గురిచేశారనీ గ్రామాలలోనుండి బలవంతంగా తరిమివేస్తున్నారనీ, భూములకు నీటి సరఫరా జరగకుండా అటంకపరుస్తున్నారనీ, ట్రాక్టర్లనూ ఆయిల్ ఇంజన్లను చెడగొడుతున్నారనీ, విద్యుచ్ఛక్తి తీగెలను త్రుంచివేస్తున్నారనీ, పశువులకొట్టాలకు నిప్పుపెడుతున్నారనీ, కాంగ్రెస్‌వాదుల ఇళ్లపై దాడి చేస్తున్నారని చెప్పారు.

ఆ ప్రాంతంలోని ప్రజలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించవలసిన తరుణం ఆసన్నమైనదని పి.సి.సి అధ్యక్షుడు చెప్పారు.

## మహారాష్ట్ర అసెంబ్లీలో వాకౌట్

బొంబాయి, జూలై 10 (పి.టి.ఐ)

మంత్రులు కస్టమ్‌పాటులుసమాధానాలు ఇస్తున్నందుకు నిరసనగా మహారాష్ట్ర అసెంబ్లీలో నేడు ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ చేశారు.

## సూయజ్ ప్రాంతంలో పరిశీలకుల ఉనికికి ఉభయపక్షాల సమ్మతి

ఐక్యరాజ్యసమితి, జూలై 10 (రాయిటర్)

సూయజ్ కాలువ ప్రాంతంలో పోరాటవిరమణపై పర్యవేక్షణ జరపడానికి, ఐక్యరాజ్యసమితి పరిశీలకులను ఉంచడానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ నేడు అంగీకారాన్ని తెలిపినది.

టెల్‌అవీవ్‌లో ఇజ్రాయిల్ అధికారులు కూడా సమితిపరిశీలకులను సూయజ్ కాలువ ప్రాంతంలో [illegible] లని భద్రతామండలి భావిస్తే అందుకు తమకేమీ [illegible] అన్నారు.

## పొదుపుద్వారా [illegible] భర్తీకి గుజరాత్ ప్రభుత్వ సంకల్పం

అహమదాబాద్, జూలై 10 [illegible]

1967-68 సంవత్సరపు [illegible] బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి శ్రీ [illegible] మెహతా 6 కోట్ల 27 లక్షల రెవెన్యూ మిగులుచూపారు. అయితే మొత్తం మీద బడ్జెట్‌లో 435 లక్షల తగ్గు ఉంటుందని,దీన్ని పొదుపుచర్యలద్వారా నిధుల సేకరణద్వారా భర్తీ చేస్తామని ఆయన అన్నారు.

## బీహార్ అసెంబ్లీలో పాదరక్షల ప్రయోగం

పాట్నా జూలై 10 (యు ఎన్ ఐ)

బీహార్ అసెంబ్లీలో నేడు సభ్యులు ఎన్నడూ కనివినీ ఎరుగని విధంగా ఒకరి నొకరు బూతులు తిట్టుకొని, కొట్టుకొని ఒకరిపై నొకరు చెప్పులు బూట్లు విసురుకోగా సమావేశం అకస్మాత్తుగా ముగిసినది.

ఆ సమయంలో సభలో ఆహార సమస్యపై చర్చ జరుగుతున్నది.స్పీకర్ వ్యక్తిగత దూషణలను రికార్డులలో నుండి తొలగించి సభను రేపటికి వాయిదా వేశారు.

శ్రీ మునీశ్వర్‌సింగ్ అనే కాంగ్రెస్ సభ్యుడు ఒక మంత్రితో ఘర్షణపడగా ఈ గలభాకు దారి తీసినది. ప్రతిపక్ష అహార ధాన్యాల వర్తకుల నుండి ఆరు లక్షలు తీసుకున్నారని ఆ సభ్యుడు ఆరోపించగా మంత్రి ఆ ఆరోపణను రుజువుపరచాలని కోరారు. ఆతర్వాత గొడవ జరిగినది.

## బీహార్ మంత్రిపై హక్కుల తీర్మానం

పాట్నా, జూలై 10 (యు.ఎన్.ఐ)

బీహార్ ప్రభుత్వ పరిపాలనా శాఖ మంత్రి భోలాప్రసాద్ సింగ్‌పై బీహార్ అసెంబ్లీలో హక్కులతీర్మానాని అనుమతించినది.

# నక్సల్‌బారి ప్రాంతంలో నిషేధాజ్ఞల అమలు

## ఆయుధాల చట్టం క్రింద కేంద్రప్రభుత్వంఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 10 (పి.టి.ఐ)

డార్జిలింగ్ జిల్లాలోని సిలిగురి సబ్‌డివిజన్ సరిహద్దులలోపల విల్లంబులను, బరిశెలను తైనెన్నూ లేకుండా ఎవ్వరూ తీసుకెళ్లరాదని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసినది. సిలిగురి సబ్‌డివిజన్‌లోకి విల్లంబులు, బరిశెల దిగుమతిని లేదా ఆ ప్రాంతం మీదుగా రవాణాను నిషేధిస్తూ ప్రభుత్వం మరొక ప్రకటన జారీ చేసినది.

ఆయుధాలచట్టంలోని 4, 11, 12వ సెక్షన్లను పురస్కరించుకొని ప్రభుత్వం ఈ ఉత్తర్వులను జారీ చేసినది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రితో సంప్రతించి ఈ ఉత్తర్వులను జారీ చేసారు. ఈ ఉత్తర్వులను అమలు పరచడంలో పూర్తిగా సహకరించాలని కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

మేజిస్ట్రేటులకు, స్థానిక పోలీసులకు కొన్ని అధికారాలను సంక్రమింపచేయడానికి ఈ ఉత్తర్వులు తోడ్పడగలవనీ, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వ్యవహరించడానికి వీలుకలుగుతుందని భావిస్తున్నారు.

## జ్యోతిబాసువక్రభాష్యం

కలకత్తా :- ఆయుధాల చట్టంక్రింద కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం "ఆశ్చర్యకరమైన పరిణామమనీ. పశ్చిమ బెంగాల్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే"నని పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసు నేడు చెప్పారు.

సాయుధులైన వ్యక్తుల రాకపోకలపై ఆంక్షలతోపాటు రాష్ట్రప్రభుత్వం సమస్త శస్త్రాలు గైకొన్నదనీ, అందు పల్ల కేంద్రప్రభుత్వం అప్పుడుగైకొన్న చర్య అనవసరమైనదనీ ఆయన అన్నారు.

సిలిగురి:-నక్సల్ బారి ప్రాంతంలో నేడు ఏ సంఘటన జరిగినట్టు సమాచారం లేదు. కాని నక్సల్‌బారి, ఖాడిబారి, ఫాన్సిదేవా నట్టణాల సమీపంలోని గ్రామాలలో ఉద్రిక్తత, భయోత్పాతకర వగుముఖ నట్ట నేదనివార్తలు తెలియ చేస్తున్నాయి.

తీవ్రవాదుల రహస్య స్థావరాలపై మెరపుదాడులకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నారని అధికార వర్గాలవారు తెలిపారు. నేడు భారీ వర్షాలు కురిసినందున, పోలీసుల గాలింపు చర్యలకు మళ్ళీ అంతరాయం ఏర్పడింది.

## నక్సల్‌బారిలో పోస్టల్ సర్వీసుల విచ్ఛిన్నంపట్ల లోక్‌సభలో ప్రశ్నలు

నక్సల్‌బారిలో కొంతు నెలలుగా తపాలాశాఖ సిబ్బంది కల్పించిన లాభాలు, ఉద్యోగాల బట్వాడాకు అంతరాయం కలిగినందుకు నేడు లోక్‌సభలో పెక్కుమంది సభ్యులు ఆందోళనప్రకటించారు.

అక్కడ కల్లోల పరిస్థితుల ఫలితంగా పోస్టల్ సర్వీసులకు అంతరాయం కలిగినదని కమ్యూనికేషన్ల మంత్రి ఒప్పుకున్నారు. ఒకానొక పోస్టుమన్ జూలై 14వ తేదీ మొదలు 29వ తేదీ వరకు ఐదు గ్రామాలకు వెళ్ళలేకపోయాడని మంత్రి చెప్పారు. ఆ గ్రామాలలోని వారికి బట్వాడా చేయవలసిన ఉత్తరాలను నక్సల్ బారి మార్కెట్‌లో ఆ వ్యక్తులు కనిపించినపుడు పోస్టుమన్ ఇచ్చాడని తెలియచేసారు.

నక్సల్‌బారిలో తపాలా వస్తువులపై మావో అనుకూల నినాదాలు కానీ, ముద్రలు కానీ ఉపయోగించడానికి ప్రభుత్వం ఎంతమాత్రమూ అనుమతించబోదని డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ ప్రకటించారు.

నక్సల్‌బారి నుండి వచ్చిన తపాలా సంచులపై "జైమావో", "జైమావోసే టుంగ్" అనే మాటలున్న ముద్రలు ఉన్నవనే సంగతి యదార్థమేనా అని శ్రీనాథ్ పాయ్ ప్రశ్నించగా. అట్టి విషయం ఇంతవరకు తమ దృష్టికి రాలేదని మంత్రి జవాబు చెప్పారు.

శ్రీ యస్.యస్. కొఠారి ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, తపాలా సిబ్బంది ప్రాణాలకు ముప్పుకలగవచ్చుననే అనుమానం ఏర్పడినపుడు వారికి తగిన రక్షణ కల్పించవలసినదిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరడానికి కేంద్రం వెనుకాడదని చెప్పారు.

తపాలా ఉద్యోగులలో ఎవరిపై ఇంతవరకు దౌర్జన్యం జరగలేదనీ, అయితే రెండు నెలలక్రితం ఒక పోస్టాఫీసును తగుల పెట్టారనీ, ఈ సంఘటనలో దాదాపు 41 వేల రూపాయల ఆస్తి నష్టమైనదని ఆయన చెప్పారు.

నక్సల్‌బారిలో తపాలా సిబ్బందికి తగిన రక్షణ కల్పించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సిద్ధంకాకపోతే కేంద్రప్రభుత్వం ఏమి చేస్తుందని శ్రీ కె. యస్. గుప్త ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఇతరులెవరో సహాయం చేయడమన్న ప్రసక్తేలేదు. పరిస్థితిని ప్రభుత్వమే ఏదోఒక విధంగాఎదుర్కొనవలసి ఉంటుందని మంత్రి జవాబు చెప్పారు.

రామ్‌సుభాగ్‌సింగ్. లోటియా

(నక్సల్‌బారి సందర్శన)

కమ్యూనికేషన్లు పార్టు మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ యు. యస్. పి. వాయు దూతు డాక్టర్ రామ్ (మిగతా రేవు పేజీలో)

# ఇజ్రాయిల్ ఈజిప్టులతో సంప్రదించి సమితి పరిశీలకుల ఏర్పాటు

## యుద్ధవిరమణ పర్యవేక్షణాధికారికి భద్రతామండలి ఆదేశం

ఐక్యరాజ్యసమితి, జూలై 10 (రాయిటర్)

సూయజ్ కాలువ ప్రాంతంలో సమితి పరిశీలకులను నియమించాలని భద్రతా మండలి నిర్ణయించింది.

ఈజిప్, ఇజ్రాయిల్ ప్రభుత్వాలతో సంప్రతించి ఆ ఏర్పాట్లు చేసేఅధికారాన్ని పశ్చిమాసియాలోని శాంతి పర్యవేక్షణ బృంద నాయకునికి భద్రతా మండలి అప్పగించింది.

సభాభిప్రాయాన్ని బట్టి ఆ ఏర్పాట్లు చేస్తున్నట్టు మండలి అధ్యక్షుడు మకోనెస్ చెప్పారు. భద్రతామండలి చర్యకు సంబంధించిన ప్రకటనను ఆయన చదివి వినిపించారు.

వోటింగ్ లేకుండానే ఆ ప్రకటనను భద్రతామండలి ఆమోదించింది.

సూయజ్ కాలువ ప్రాంతంలోసమితి సైనిక పరిశీలకులను నియమించాలనే ఉథాంట్ ప్రతిపాదనను అంతకుముందు అమెరికా, బ్రిటన్‌లు పూర్తిగా బలపరచారు.

ఈజిప్ట్, ఇజ్రాయిల్, బలాలమధ్య తిరిగి సంఘర్షణ సంభవించడాన్ని పురస్కరించుకొని [illegible] మైన సందర్భంలో భద్రతామండలిపై నిర్ణయం గైకొన్నది.

ఆప్రాంతంలో ఏమైనా సంఘటనలు జరిగితే ఉథాంట్‌కు సమితి పరిశీలకులు తెలుపుతారు ఆ మీదట ఆ సంఘటనల గురించి భద్రతా మండలికి ఉథాంట్ తెలుపుతారు.

గతరాత్రి భద్రతా మండలి సమావేశం ఆరంభించగానే సోవియట్ ప్రతినిధి ఫెడరెంకో ప్రసంగిస్తూ, అరబ్ రాజ్యాల నుండి ఇజ్రాయిల్ తన సేనలను ఉపసంహరించుకోకపోతే ఏషణంలో నైనా తీవ్రమైన సంఘర్షణ సంభవించవచ్చని హెచ్చరించారు.

యుద్ధవిరమణ ఉత్తర్వులతో సహా భద్రతామండలి తీర్మానాలన్నిటినీపాటించకపోతే ఇజ్రాయిల్‌పై ఆంక్షలు విధించాలని, వాటిని అమలు పరచడానికి రష్యా సిద్ధమేననీ ఆయన చెప్పారు.

అందిపోటువలె వ్యవహరిస్తున్నఇజ్రాయిల్ నాయకులకు మతి తప్పినదని అటువంటి వినాశకరమైన విధానాన్ని అనుసరించడానికిపశ్చిమరాజ్యాలరక్షణే కారణమని ఆయన విమర్శించారు.

సోవియట్ ప్రతినిధి ప్రసంగంశాంతి సాధనా కృషికి దోహదకారికాదని బిటిష్ ప్రతినిధి అన్నారు.

కైరో యుద్ధ విరమణ శాఖకి సమితి పరిశీలకులను పంపాలనేఉథాంట్ ప్రతిపాదన గురించి వివరణ అవసరమని కైరో పత్రిక అల్ అహ్రామ్ నేడు వ్రాసినది.

### స్పెయిన్ ముసాయిదా

ఐక్యరాజ్యసమితి: అరబ్ రాజ్యాల నుండి ఇజ్రాయిల్ సేనల ఉపసంహరణ జరగాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలోప్రతిపాదించతలచిన తీర్మానం ముసాయిదాను సభ్యదేశాలకు స్పెయిన్ అందజేసినట్టు తెలుస్తున్నది.

సేనల సత్వర ఉపసంహారణతోపాటు దురాక్రమణ చర్యలకు స్వస్తిచెప్పాలనీ, దాడి జరుగుతుందనే భయం ఇరుపక్షాలకూ లేకుండా చూడాలనీ, ప్రస్తుతం గైకొనే చర్యలన్నీ సుస్థిర శాంతి సాధనా కృషిలో భాగంగా మాత్రమే పరిగణించాలనీ స్పెయిన్ తన ముసాయిదాలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

పశ్చిమాసియా పరిస్థితిని మాత్రం పరిశీలించి సమస్యా పరిష్కార మార్గాలను అన్వేషించాలని భద్రతా మండలికి విజ్ఞప్తి చేయవలసినదిగా కూడా ముసాయిదాలో పేర్కొన్నది.

వివాదంతో సంబంధంకల దేశాలతో సంప్రతింపులు జరిపేనిమిత్తం ఉథాంట్ ఒక ప్రతినిధిని నియమించాలని కూడా ఆ ముసాయిదాలో సూచించారు.

జెరూసలేమ్‌ను అంతర్జాతీయ ప్రాంతంగా పరిగణించే విషయంలో జనరల్ అసెంబ్లీ ఎట్టి సిఫార్సు చేయరాదని కూడా స్పెయిన్ తన ముసాయిదాలో సూచించింది.

## ఈజిప్ట్, అల్జీరియా జోర్డాన్ అధిపతుల శిఖరాగ్ర సమావేశం

కైరో, జూలై 10 (పి. టి. ఐ)

ఇటీవలి యుద్ధంలో ఇజ్రాయెల్‌కు స్వాధీనమైన ప్రాంతాలను తిరిగి సంపాదించుకోవడానికై సైనిక చర్యలకు సమన్వయ పరచడం గురించి చర్చించడానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ అల్జీరియా ప్రధాని బొమిడెన్ జోర్డాన్ రాజు హుసేన్ ఇక్కడ సమావేశమైనట్టు పి. టి. ఐ. విలేఖరి విల్‌ఫ్రెడ్ లాజరస్ వ్రాస్తున్నారు.

హుసేన్ రాజు తన విమానాన్ని స్వయంగా నడుపుకొంటూ వచ్చి ఇక్కడికి చేరుకొన్న వెంటనే నాసర్‌ను వెళ్ళి కలుసుకొన్నారు. నేటి మధ్యాహ్నం ఆయనతో కలసి లోజనం చేసినప్పుడు ఈ చర్చలు ప్రారంభమైనాయి. బొమిడిన్ కూడా ఈ విందుకు హాజరైనారు.

కాసా బ్లాంకులో రెండు సంవత్సరాలక్రితం మూడవ అరబ్ శిఖరాగ్ర సభ జరిగినప్పటినుండి హుసేన్, బొమిడిన్‌లు సమావేశం కావడం ఇదే ప్రథమం.

జాన్సన్, డిగాల్, విల్సన్‌లతో తాను ఇటీవల తాను జరిపిన చర్చల ఫలితంగురించి నాసర్‌కు, బొమిడిన్‌కు హుసేన్ వివరించారు.

## పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలపై దౌర్జన్యం

### లోక్‌సభలో చాగ్లా విమర్శ

న్యూఢిల్లీ, జూలై 10 (పిటిఐ)

భారత పాకిస్తాన్లలో మైనారిటీ వర్గాల రక్షణగురించిన "నెహ్రూ,లియాఖత్" ఒప్పందాన్ని పాకిస్తాన్ పాటించడంలేదని విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా నేడు విమర్శించారు.

పాకిస్తాన్‌లో బౌద్ధులపై దాడిని గురించి నేడు లోక్‌సభలో ఒకసభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చాగ్లా పై విధంగా అన్నారు.

పాకిస్తాన్‌లో మైనారిటీలపట్ల వివక్షత చూపుతున్నారనీ, వారిపై దౌర్జన్యంచేస్తున్నారనీ చాగ్లా అన్నారు.

# సుందరయ్య ప్రకటనపై కేరళ ఐక్యసంఘటన సభ్యుల అభ్యంతరం

## సమన్వయ సంఘం అత్యవసర సమావేశానికై అభ్యర్థన

త్రివేండ్రం, జూలై 10 (యుఎన్ఐ)

కేరళలో ఆహార సమస్యను పరిష్కరించడానికై అతివాద కమ్యూనిస్టులు చేసిన "అభ్యుదయ ప్రతిపాదనలను" ఐక్యసంఘటనలోని ఇతర పార్టీలవారు వెన్నుపోటు పొడుస్తున్నారని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య విమర్శించినట్లు నేడు ఆరోపణను నిరసిస్తూ అనేక ప్రకటనలు జారీ అయినాయి.

మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం కేరళ అత్యవసర సమావేశం జరిపి, శ్రీ సుందరయ్య ఆరోపణను గురించి చర్చించింది. ఈ విషయపై ప్రకటన చర్చించడానికై సమన్వయ సమితిని అత్యవసరంగా సమావేశ పరచాలని ఈ పార్టీ కోరింట్టు ఒక ప్రతినిధి చెప్పారు.

రేపు ప్రకటన జారీచేస్తున్నామని కూడా ఈ ప్రతినిధి చెప్పారు.

### వాస్తవాలను వక్రంగా చిత్రించే పయత్నం

శ్రీ సుందరయ్య ప్రకటన ఉద్దేశపూర్వకమనీ, వాస్తవాలను వక్రంగా చిత్రించడమనీ కేరళ రాష్ట్ర ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాకీ తంగల్ నేడు ప్రకటించారు.

శ్రీ తంగల్ ఆ ప్రతికా ప్రకటన చేస్తూ సమన్వయ సమితి సమావేశంలో కిన్నయాలన్నీ పరిష్కరించబడినట్టు అరగాయనీ, తమ పార్టీ అతివాద కమ్యూనిస్టులతో సహకరించిందనీ అన్నారు.

పార్టీలో పని వత్తిడి వల్లనే [illegible] కాలేదని [illegible] లీగ్ నేతలు [illegible] ఇండిపెండెంట్ గ్రూప్ ఎమ్మెల్యేలు, లోక్‌సభ సమితి సభ్యుడు [illegible] సమావేశంలో పాల్గొన్నారు.

## హిమాచల్‌లో ముగ్గురు శాసన సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

సిమ్లా, జూలై 10 (యు.ఎన్.ఐ)

హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో ఇద్దరు భారతీయ జనసంఘ్ ఇండిపెండెంట్ గ్రూప్ సభ్యులు, లోక్‌సభ సమితి సభ్యుడు [illegible] కాంగ్రెస్‌లో చేరారు.

# వేతనాల స్తంభనకు పథకం సిద్ధం

## త్వరలో మంత్రివర్గ స్థాయిలో చర్చలకు మొరార్జీ సన్నాహాలు

న్యూఢిల్లీ, జూలై 10 (యుఎన్ఐ)

వేతనాలు కరువుభత్యం, పటేటా ఇచ్చే ఇంకిమెంట్లు, లాభాలు, నిత్యావసర వస్తువుల ధరలు అన్నిటిని స్తంభింప జేయాలన్న విషయాన్ని మంత్రివర్గ స్థాయిలో చర్చించాలని ఉపముఖ్యమంత్రి మొరార్జీ దేశాయి యోచిస్తున్నారు.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్ట పరిస్థితి పరిష్కరించడానికై ఇటువంటి చర్యలు గైకొనాలని శ్రీ మొరార్జీ చాలా కాలంగా యోచిస్తున్నారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రులు ఇక్కడనిమావేశమైనప్పుడు వీరిలో చాలామంది ఈ అభిప్రాయం పట్ల విముఖంగా ఉన్నట్టు తెలియడంతో శ్రీ మొరార్జీ ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు గైకొనడానికి పూనుకొన్నారు.

ఆర్థిక మంత్రిత్వశాఖ ఈవిషయంలో ఒక నిర్దిష్టమైన పథకమంటూ రూపొందించలేకపోయింది. అయితే ఈ స్తంభన సూత్రాన్ని మంత్రివర్గం ఆమోదించగానే స్వల్పవ్యవధిలో ఆర్థిక మంత్రిత్వశాఖ ఈ పథకాన్ని రూపొందిస్తుంది.

ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి ముందు ఈవిషయం మిగతా రాజకీయ పార్టీల వారితో సంప్రదిస్తారు.

స్తంభన కాలంలో ఆర్జించే అదనపు అదాయాన్ని పొదుపు పథకంలోమదుపు చేస్తే ఈ మొత్తానికి పొదుపు సర్టిఫికేట్లు జారీ చేస్తారు. స్తంభన తొలగిపోయిన తరువాత ఈ సర్టిఫికేట్లను గడువు చేసుకోవచ్చు.

అయితే ఈ స్తంభన మతతాలకు కొన్నాయనీ మరికొందరు భావిస్తున్నారు. ధరల పెరుగుదల ధోరణి ఈ పథకంపట్ల సడల ప్రభావం ఈ విషయం ఆధారపడి వుంటుంది.

ఈ స్తంభన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం స్తంభనతో ప్రారంభం కావచ్చు.

ఫ్యాక్టరీలలో ఉత్పత్తయ్యే నిత్యావసర వస్తువులలో, వస్త్రాలు,అగ్గిపెట్టెలు చక్కెర, సైకిళ్ళు, కాగితం, వనస్పతి మొదలగు వాటి ధరలను ఒక నిర్దిష్ట స్థాయిలో స్తంభింపజేస్తారు.

ఆహార ధాన్యాలు, తదితరధాన్యాల ధరల స్తంభన విషయంలో కూడా ఇలాంటి చర్యనే గైకొంటారు. అయితే కేంద్రం ఈ విషయంలో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలసహకారంపై ఆధారపడవలసి వస్తుంది.

రూపాయి విలువ తగ్గింపు తరువాత శ్రీ మొరార్జీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో 15 అంశాల పథకాన్ని ఒకటి సూచించారు. వేతనాలు ధరలను శాశ్వతాలికంగా స్తంభింపజేయాలని ఈ పథకంలో ఆయనసూచించారు.

## యు. పి. కౌన్సిల్ ఎన్నికల్లో ఓడిపోయిన మంత్రి రాజీనామా

లక్నో, జూలై 10 (పి.టి.ఐ)

యు. పి. మంత్రివర్గంలో రవాణా శాఖ మంత్రిఅయిన శ్రీ మాన్‌సింగ్ వర్మ రాజీనామా చేయడానికిఅనుమతించాలని జనసంఘం రాష్ట్రశాఖ వార్డ్ మెంబరిబోర్డు నేడు నిర్ణయించింది.

రాష్ట్ర శాసనమండలి సభ్యత్వానికై జరిగిన ఎన్నికలలో శ్రీ వర్మ పోటీనెనిఓడిపోయారు. శ్రీ వర్మ నేడు తమ రాజీనామాను ముఖ్యమంత్రి సమర్పించారు.

శ్రీ వర్మ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు.

## పంచాంగం
### మంగళవారం, జూలై 11

స్వస్తిశ్రీ శాంధ్రమాన ప్లవంగ నామ సంవత్సర ఆషాఢ శుక్ల చవితి సాయంత్రం గం 4-48 నిల వరకు. తదుపరి పంచమి. మఘ సాయంత్రం గం 10 నిల వరకు. తర్వాత పుబ్బ వర్జ్యం ఉదయం గం 5-43 నిల నుండి గం 7-15 నిల వరకు. మరల రాత్రి గం 12-48 నిల నుండి గం 2-17 నిల వరకు.

ఉదయ మధ్యాహ్న సమయములు ఏ కొత్త విషయములకూ శుభము కాదు. ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు, స్వేచ్ఛలేఖనం, గృహావసతి యందు మార్పులు, వ్యాపార సంబంధ విషయములు, క్రీడారంగ సంబంధ విషయములూ, శుభ ఫలితముల నీయజాలవు.


# ఆంధ్రభూమి

మంగళవారం, 11 జూలై, 67


## నిజామ్‌సాగర్ ఆనకట్ట అభివృద్ధి పథకం

పల్నాటి సీమ పర్యటనలో కవి సార్వభౌముడు శ్రీనాథుడు నీటి కొరత భరించలేక, "పరమేశా గంగ విడువు-పార్వతిచాలున్" అనే పద్యాని చాటువుగా చెప్పినట్లు అనూచానంగా ఒక గాథ ఉన్నది. మూడు శతాబ్దాలకన్న పూర్వం కాబట్టి అందులో సత్యం ఉండవచ్చు; లేదా అనంతరం ఎవరైనా కల్పించి శ్రీనాథుడి పేరిట ప్రచారం చేసి ఉండవచ్చు. ఎటూ తేల్చి చెప్పలేని అంశాలు మన సాహిత్య చరిత్రలో, ఆంధ్రుల సమగ్ర చరిత్రలో చాలా ఉన్నాయి.

చాటుపద్యంలోని ముఖ్యాంశం ఒక్కటే: నీటి కొరత. నాటికీ నేటికీ పరిస్థితులు పోల్చుకోలేనంతగా రూపాంతరం చెందాయి. శ్రీనాథుడు జీవించిన కాలం "మధ్యయుగం"గా చరిత్ర రచయితలు ముద్రవేశారు.

నేడు మనంజీవిస్తున్నది మానవచరిత్రలో మున్నెన్నడూ ఎరగని వైజ్ఞానిక, సాంకేతిక అభ్యుదయకాలం. అదేమి విచిత్రమోగాని, ఆంధ్ర దేశంలో నీటి కొరత ఎక్కువైందిగాని తగ్గలేదు. పైగా నానాటికీ కొరత పెరుగుతున్నది. తాగేందుకే నీరు, తక్కిన అవసరాలకు కావలసిన నీరు సేద్యపునీరు — అన్నింటికీ కొరత; భరించరాని కొరత. పల్లెసీమల నుండి రాష్ట్ర రాజధానియైన హైదరాబాదువరకూ నీటి కొరత. సాంకేతిక విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా మన సహాయానికి రాలేక పోతున్నది. [లేక మనం వినియోగించుకోలేక పోతున్నామా?] గోదావరి, కృష్ణ, వంటి మహాజీవ నదుల ఒడ్డున ఉన్న పల్లెలలోనూ, పట్టణాలలోనూ నీటికొరత పీడిస్తున్నదంటే ఏమనుకోవాలి?

కొంత ప్రభుత్వ నిర్లక్ష్యం; కొంత ప్రజల నిర్లిప్తత, లేదా నిస్సహాయత. ఫలితం మాత్రం ఒక్కటే. నీటి కొరత దానిననుసరించి ఆహార కొరత. భారతదేశం కొరతల యుగంలో జీవిస్తున్నది.

మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మొన్న షక్కర్‌నగర్‌లో ప్రసంగిస్తూ, నిజామ్‌సాగర్ ఆనకట్ట ఎత్తు పెంచడానికి ఒక పథకం ప్రభుత్వం రూపొందించినదని వెల్లడించారు. పథకం అమలు జరగడానికి మూడుకోట్ల రూపాయిలు ఖర్చు అవుతుంది. నిజామ్‌సాగర్ రిజర్వాయిర్ తెలంగాణా ప్రాంతానికి అతి ముఖ్యమైనది. అది సరఫరా చేసే నీటివల్ల సుమారు రెండున్నర లక్షల ఎకరాల పంట సాగుబడి అవుతున్నది.

అందులో లక్ష ఎకరాల లోపు సంఖ్య ఎకరాలలో చెరుకు ఉత్పత్తి జరుగుతున్నది. ఆసియా కంతటికీ పెద్దదని ప్రఖ్యాతి చెందిన నిజామ్ చక్కెర ఫ్యాక్టరీకి కావలసిన చెరుకు ఉత్పత్తికి తోడ్పడడమేకాక, సమీపంలోనే ఉన్న మరొక చక్కెర ఫ్యాక్టరీకి, సహకార రంగానికి చెందినది, కావలసిన చెరుకు సైతం ఉత్పత్తి అవుతున్నది.

తక్కిన ఎకరాలలో వరి ఉత్పత్తికి నిజామ్‌సాగర్ నీరు అవశ్యం. ఐతే రిజర్వాయిర్ నీటిమట్టం యిటీవల తగ్గిపోవడంవల్ల ఉత్పత్తి కుంటువడే ప్రమాదం ఎదురైంది. అంతేకాక పూడిక చేరడం మరొక సమస్యగా తయారైంది.

అందువల్ల ఆనకట్ట ఎత్తు పెంచడం, పూడిక తీసివేయడం, శీఘ్రంగా జరగాలి. ప్రభుత్వం పథకాన్ని సిద్ధం చేసింది. ప్రాజెక్టుకు చెందిన ఆయకట్టుదారులు అభివృద్ధి పన్ను రూపంలో (ఎకరానికి వంద రూపాయిలు) ముందే చెల్లించాలని ముఖ్యమంత్రి అన్నారు. గోదావరి బ్యారేజీ నిర్మాణం విషయంలో అదే సూత్రాన్ని వర్తింప చేసినప్పుడు, నిజామ్‌సాగర్, ఆయకట్టుదారులు సైతం అదే సూత్రాన్ని ఆమోదించి ప్రభుత్వంతో సహకరించాలన్నారు.

ముఖ్యమంత్రి సూచన హేతు యుక్తమైనది.

చెరుకు పండించే ఆయకట్టు దారులకు అదొక సమస్య కానేరదు. చెరుకు ధరను యిటీవల యింకా పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో ఉంది. సుమారు పన్నెండు వందల ఎకరాలు ఫ్యాక్టరీ హక్కు భుక్తంలో ఉన్నవి. అనగా, పన్నెండు వందల ఎకరాలపై అభివృద్ధి పన్ను ప్రభుత్వం తనకు తానే చెల్లించుకుంటుందన్నమాట.

పోగా పరి పోగు చేసే ఆయకట్టుదారులకు నైతం "అభివృద్ధి పన్ను" అంటూ భారం కాదేమో. రేపు బియ్యం ధరల ప్రకారం చూస్తే వ్యవసాయదారులు తమ సహకారాలను అందించవచ్చును.

ప్రభుత్వంకూడా కేవలం అస్పష్ట ప్రచారం చేయకుండా సమగ్రమైన పథకం సంసిద్ధంగా ఉన్నదని వ్యవసాయదారులకు సత్వర చెప్పగల్గాలి. నిర్ణీతమైన ప్రారంభ కాలాన్ని ప్రకటించి పనైనాసరే అనుకు జరపాలి. అప్పుడు వ్యవసాయదారులకు ఉత్సాహం వస్తుంది. ప్రభుత్వమూ — ప్రజలూ, పరస్పర విశ్వాసంతో పనిచేయవచ్చు. [illegible] చేయవచ్చు.

# పశ్చిమాసియా పట్ల రష్యా వైఖరి

పశ్చిమాసియాలో కొనసాగుతూన్న లను గురించి పూహాగానాలు చేసేటంత ప్రమాదకర పరిస్థితి ప్రపంచానికి ప్రత్యక్ష ఆందోళన కలిగిస్తోంది. ఈ సంఘర్షణ పట్ల సోవియట్ యూనియన్ అత్యంత శ్రద్ధ వహిస్తోంది. ఈసమస్యను చర్చించడానికి ఐక్యరాజ్యసమితి అత్యవసర సర్వసత్వ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడమేకాక, అసమావేశంలో పాల్గొనే సోవియట్ ప్రతినిధి వర్గానికి సోవియట్ ప్రధాని అలెక్సికోసిగిన్ నాయకత్వం వహించడం కూడ అందుకు నిదర్శనం. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘ ప్లీనరీ సమావేశం పశ్చిమాసియా సంక్షోభంలో సోవియట్ యూనియన్ అనుసరించే విధానాన్ని గురించి చర్చించింది. సుప్రీమ్ సోవియట్ అధ్యక్షులైన నికోలాయ్ పొద్గోర్నీ ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించడంలో కూడా సోవియట్ యూనియన్ ఆసక్తియంలో వహించే శ్రద్ధ ఎంతో తెలుస్తుంది. ఈ సమస్యపై మాస్కోలో, కమ్యూనిస్టు కార్మిక పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయడం కూడా ఒక ముఖ్యమైన సంగతి.

నేడు పశ్చిమ దేశాల పత్రికలన్నీ పశ్చిమాసియా సమస్యపై సోవియట్ వైఖరికి వక్రభాష్యాలు చెబుతూ తెగ రాస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఏర్పడిన ఉద్రిక్తతను సోవియట్ యూనియన్ ప్రోత్సహిస్తోందని అది ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పనిచేయలేదు. ప్రతి దేశ ప్రజలకూ స్వతంత్ర జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పుకునే హక్కు ఉండనే ప్రధాన సూత్రాన్ని సోవియట్ యూనియన్ ఎంతమాత్రం విడనాడలేదు. ఈ సూత్రాన్ని అనుసరించే స్వతంత్ర యూదు ప్రభుత్వాన్ని నెలకొల్పుకోనివ్వాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించడానికి సోవియట్ యూనియన్ సహాయంచేసింది. ఇజ్రాయెల్‌ను మొదట గుర్తించిన దేశాలలో సోవియట్ యూనియన్ ఒకటి.

ఇజ్రాయెల్ పాలక వర్గాలు సోవియట్ యూనియన్‌పై ఎంత దుష్ప్రచారాన్ని చేస్తున్నప్పటికీ వారు పై యథార్థాన్ని మాత్రం కాదనజాలరు. సోవియట్ యూనియన్‌పై అపవాదులు [illegible] ఇజ్రాయెల్ పాలకవర్గాలలో నాజీలచే చంపబడిన 60లక్షల యూదు [illegible]

పశ్చిమాసియా పట్ల రష్యా వైఖరి

[illegible] గీకరించకుండా తన దురాక్రమణను కొనసాగించింది. భద్రతామండలి నాల్గవ సారి తీర్మానించిన తరువాత ఇజ్రాయిల్ సైన్యాలు తమ సైనిక చర్యలను ఆపాయి. కాని అప్పటికే అరబ్ భూభాగాలలో కొంత ఆక్రమించాయి.

పరిస్థితి ఇలా వుండగా ఇప్పటికీకొంతమంది, ఇజ్రాయిల్ విషయంలో సోవియట్ యూనియన్ చాలా కఠినంగా ప్రవర్తిస్తోందని, పశ్చిమాసియా సమస్య పట్ల నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడం లేదని నిందిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఒక నిర్దుష్టమైన వైఖరిని అవలంబించడం అవసరమని మా దృఢవిశ్వాసం. ఐక్యరాజ్యసమితి సమావేశంలో అలెక్సీ కొసిగిన్ చెప్పినట్లు "యుద్ధమా, శాంతియా అనే సమస్యపైన, ప్రజల హక్కులను కాపాడే సమస్యలపైన, మనం అవలంబించే విధానంలో వంకర టింకర వర్ధతులకు తావులేదు." అలాంటి సమస్యలలో దురాక్రమణదారును, అతనికి ప్రోద్బలమిచ్చే శక్తులను ఖండించడం తప్ప వేరొక మార్గం లేదు. ఆ దురాక్రమణవల్ల ఏర్పడిన దుష్పరిణామాలను తొలగించడం తప్ప మరొక పనిలేదు. మరోలా అయితే దురాక్రమణలను అంతమొందింపజాలము. భవిష్యత్తులో అలాంటి పనులు చేయగోరే వారిని నిరోధించలేము.

### సోవియట్ వైఖరి

ఈ సూత్రాలను అనుసరించే సోవియట్ యూనియన్ ఐక్యరాజ్యసమితిలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అది పశ్చిమాసియాలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఉద్దేశించబడింది. ఆ తీర్మానం ముసాయిదా ఇజ్రాయిల్ దురాక్రమణను అరబ్ భూభాగాల ఆక్రమణను ఖండించాలని ఇజ్రాయిల్ సైన్యాలు యుద్ధ విరమణ రేఖ వెనుకకు ఉపసంహరింపబడాలని. అరబ్ దేశాలకు జరిగిన నష్టాలకు ఇజ్రాయిల్ పరిహారం చెల్లించాలని, ఈ దురాక్రమణయొక్క ఉత్పత్తులను తొలగించడానికి భద్రతా సంఘం తగు చర్యలు తీసుకోవాలని కోరుతోంది.

సోవియట్ యూనియన్ అవలంబించే వైఖరి అది. ఈ వైఖరిలాన్నష్టంగా వుంది. పశ్చిమాసియాలో పరిస్థితిని చక్కదిద్దడం, శాంతియుతమైన జీవితం గడపడానికి, ప్రాదేశిక సమగ్రతకు వివిధ దేశాల ప్రజలకున్న హక్కులను కాపాడటం అనే కోరికలే యీ వైఖరికి మూలం.

# అసెంబ్లీలో పాతకక్షల సాధింపు తగదని ముఖ్యమంత్రి హితవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామిపై నేడు అసెంబ్లీలో మళ్లీ వ్యక్తిగత విమర్శ రావడంతో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని "పాత పగలు సాధించుకోవడానికి" అసెంబ్లీ వేదిక కాదని హెచ్చరించవలసి వచ్చింది.

నాగార్ కర్నూల్ పూర్వపు బి. డి. ఓ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి విస్తరణాధికారుల ద్వారా లాటరీ టిక్కెట్లు అమ్మించినట్లు కలెక్టరు తెలియ చేసారని, ఆ బి. డి. ఓ నుండి వరంగల్‌కు బదిలీచేయడం జరిగిందని మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్‌కు తెలిపారు.

ఆ బి.డి.ఓ మంత్రిగారికి బంధువా అని శ్రీ పీతరఘురాపు అడిగినప్పుడు మంత్రి జోక్యం చేసుకున్నారు.

ఇట్టి ప్రశ్నలు వేయవద్దని స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి కూడాఅన్నారు

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ బి.డి.ఓ. పేరు ఇ.వి. నాగేశ్వరరావనీ, సాక్ష్యం లేనందువల్ల అతనిపై నేరారోపణకు ఆధారంలేదని, గట్టి అనుమానం ఉండడం వల్ల సి.ఐ.డి. క్రైమ్‌బ్రాంచికి దర్యాప్తు కోసం కేసును అప్పగించారని, లాటరీ పేరు "లక్కీ విజయ్ మోటార్ కార్ లాటరీ" అని మంత్రి తెలిపారు.

కొల్లేరు సరస్సు ప్రాంతంలోని చిన్నచిన్నమత్స్య పారిశ్రామిక సంఘాలను కలిపి ఒకేపెద్ద సంఘాన్ని ఏర్పాటు చేయడం జరుగలేదని మంత్రి శ్రీ కె. రామనాథం ప్రశ్నకు సమాధానం చెప్పారు. కేవలం నేపలు పట్టడం మాత్రమే వృత్తిగాగలవారికిమాత్రమే ఈ సంఘంలో సభ్యత్వం ఉండేట్టు చూస్తారా అని ప్రశ్నించగా ఈ విషయం ఆలోచిస్తామని మంత్రి అన్నారు.

మంత్రిగారి బంధువులనుఆసంఘంలో సభ్యులుగా చేర్చారని శ్రీ వీరరాఘవరావు ఎత్తి చూపడంతో స్పీకరు ఆయనను ఉద్దేశిస్తూ మీరు నళా గౌరవాన్ని దిగజారుస్తున్నారన్నారు. శ్రీ తోట రామస్వామి శ్రీ వీరరాఘవరావు దాయాదులుగా ఉన్నారు-అని కూడా స్పీకర్ అన్నారు.

కొల్లేరు సరస్సులో మత్స్య పరిశ్రమనుఅభివృద్ధిపరచడానికివిజయవాడలో గల కేంద్రమత్స్య పారిశ్రామికసహకార సంఘం ఛైర్మన్ కృషి సాగించాలన్న ఆలోచన ఉందని ఇది ఆంధ్ర ప్రాంత మంత్రులకే కేంద్ర సంఘమని మంత్రి చెప్పారు.

ఎస్.యి.లోలను,ముఖ్య సేవికలను ఉద్యోగాలనుండి తొలగించే యోచనేదీ లేదని మంత్రి శ్రీ పి.జి. సత్యనారాయణ రాజుకు చెప్పారు.

వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడానికి అనేక పథకాలను అమలు పరుస్తున్నారని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి శ్రీ పోతుల గున్నయ్యకు చెప్పారు. 65-66,66,67లో13పథకాలనుఅమలు పరచినట్టు ఆయన తెలిపారు.

"హిర్సుటమ్" అనే అమెరికన్ ప్రతిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద అమరావతి, దరిశి ప్రాంతంలో ఉత్పత్తి చేయడానికి పరిశోధన సాగుతున్నదని శ్రీ తిమ్మారెడ్డి శ్రీ డి. హెచ్. నరసింహంకు తెలియజేసారు.

చిత్తూరు జిల్లాలోని పలమనేరులో "పశుగ్రాసం బ్యాంకు ఏర్పాటు చేసే యోచన లేదని మంత్రి శ్రీ టి. సి. రాజన్‌కు తెలిపారు. పశుగ్రాసంబ్యాంకులను అనావృష్టి ప్రాంతాలలో నెలకొల్పదలచినట్టు ఆయన చెప్పారు.

వ్యవసాయం, పశుపోషణ రెంటికీ కలిపి వ్యవసాయ పరిదర్శనలనేర్పాటు చేయాలని శ్రీ నరసింహం చేసిన సూచనను పరిశీలించగలమని మంత్రి హామీ ఇచ్చారు.

సికింద్రాబాద్, హైదరాబాద్‌లో పెరటి తోటల పెంపకానికి ప్రభుత్వం 27000 వెచ్చించిందని మంత్రి తెలిపారు.

# ఇనవాణి

## 'ప్రభుత్వం విధానాలను పునరాలోచించుకోవాలి'

ఆర్యా,

ముఖ్యమంత్రి 4వ తేదీన శాసన సభలో "చేనేత పారిశ్రామికులు విని యోగించే "నూలుపై" అమ్మకం పన్ను 3 శాతం నుండి 2 శాతమునకు తగ్గించినందు వల్ల ప్రభుత్వమునకు 10 లక్షల వరకునష్టం రాగలదంటూ" చేసిన ప్రకటన చేనేతపరిశ్రమ కేదో జరగొర్చినట్లు ధ్వనింప చేయటం సరికాదు ఆ 1926 నుండి 1947 వరకు, 21 సంవత్సరాలుగా మిల్లు పరిశ్రమను రక్షణ పేరిట చేనేత పరిశ్రమకై దిగుమతి చేసుకునే నూలుపై 25శాతం పన్ను విధించబడినదని ప్రిమ్రోజ్ సందరెడ్డి గారు స్పష్టపరుచు తెచ్చుకోవాలని మనవి చేస్తున్నాను. నూలుపై 3 శాతం అమ్మకం పన్నును మొత్తంగా రద్దు పరచ వలసినది.

"మరమగ్గాల స్థాపన విషయంలో పొరుగు రాష్ట్రాల పద్ధతిని అనుసరించదుమని, అవి సహకార సంఘాలలో నెలకొల్పబడగలవు"అనుటలో "వెనుక చూపు' సమాధానం గోచరించటంలేదు. ఎందువల్లనంటే శ్రీ కనుగో కమిటి నివేదిక ఆధారంగా రెండవ ప్రణాళిక కాలంలో 35,000 మరమగ్గాలు చేనేత మగ్గాలస్థానే పవరు మగ్గాలను క్రమక్రమంగా ప్రవేశ పెట్టాలని నాటి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గట్టిగా వ్రాయినంనాడా 1960 జూన్ నాటికి వెయ్యి మరమగ్గాలకులోపు మాత్రమే స్థాపించగలిగినారంటే చేనేత సహకార (రంగంలో) సంఘాలలో మరమగ్గాల స్థాపన ప్రయత్నం ఎంత విఫలమైనదో మనందరకు తెలియ రావటంలేదా? ప్రహ్మానందరెడ్డిగారు రెండుకు గుర్తించరు?

చేనేత పనివారు మరమగ్గాలను నిషేధించాలన్న మొరకుల వాదాలు (ఎ) మరమగ్గాలవల్ల ఉత్పత్తిలో మిల్లు పరిశ్రమకుగల 'పోటీతత్వాలు' ఈ మరమగ్గాలకుఉండవు. (బి) చేనేత మగ్గాల కంటె అవు ఎక్కువ రెట్లు ఉత్పాదక శక్తి కలిగి యుండుట— (సి) పన్నులు, సుంకాలనుండి మినహాయింపబడటం. (డి)చేనేత పరిశ్రమకుగల సౌకర్యాలన్నీ మరమగ్గం పొందుతూ యుండటం మొదలయినపనిముఖ్యమంత్రి గమనించాలి. మారామల్లాన్ని పనియోగ్యంకులేక పోవడం మరిన్ని "డబ్బు" లేకుండా భరించలేక యంత్రాలాన్ని ప్రవేశపెట్టుటకు సిద్ధపడటం సబబుకాదు లక్షలాది చేనేత ప్రజల రక్షణ దృష్ట్యా 12,400 మరమగ్గాల స్థాపన కనీసం ఈ ప్రణాళికా కాలంపరకయినా విరమించాలని ముఖ్యమంత్రిగారిని ప్రార్థించుచున్నాను.

పరుచూరి వెంకటరత్నం

హైదరాబాద్

## చేనేత పరిశ్రమకు ఫ్యాక్టరీ నిబంధనలు

ఆర్యా,

చేనేత పరిశ్రమకు ఫ్యాక్టరీ నిబంధనలు అమలుపరచేదమని మంత్రి గురుమూర్తిగారు శాసనసభలో చెప్పారు. ఉపగ్రతి చేనేత పరిశ్రమకు గొడ్డలిపెట్టు వంటిది.

కొన్నివేల సంవత్సరాలనుండి మన దేశంలో చేనేతపరిశ్రమ కేంద్రీకృతమైన కుటీరపరిశ్రమగా ప్రతుకుతూ ఉంది. ఈ పరిశ్రమకు ఫ్యాక్టరీ నిబంధనలు అమలుపరచుటవల్ల ఆచరణలో చాలా చిక్కులు ఎదుర్కొనవలసి రావడమేగాక పరిశ్రమకు చాలా దెబ్బ తగులుతుంది.

ఇప్పటికే అనేక ఇబ్బందులకు గురి అవుచున్న యీ కుటీరపరిశ్రమపై ఫ్యాక్టరీ నిబంధనలు అమలుజరపితే దాని మనుగడ కష్టమవికలుగజేయవలసి వస్తుంది. మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

బి. కోటయ్య

(ప్రధాన కార్యదర్శి: ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్.

పలూరు

## సబ్జిమండిలో మంచినీటి కొరత

ఆర్యా!

హైదరాబాద్‌లోని సబ్జీమండి [illegible] మంచినీటి సరఫరా [illegible] నీటి సరఫరా [illegible] ప్రత్యేక సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈశాఖ బాధ్యతవల్ల శ్రీ కె.వి. మధ్రాణి మొదటి సమావేశానికి అధ్యక్షులుగా ఉంటారు. ఈ సంఘం నాగార్జున సాగర్‌తోసహా మొత్తం ఎనిమిది ప్రాజెక్టులకు సంబంధించినపనిఎంతవరకు జరిగింది సమీక్ష జరుపుకుంది. రేపు జలవిద్యుచ్ఛక్తి వ్యవసాయాల సమస్యల అధ్యయనంలో ఉండే రెండవ సంఘం 27 ప్రాజెక్టుల విషయమై సమీక్షిస్తుంది.

ఏమనగా సబ్జిమండి (బోయిగూడ)లో మంచినీటికి సరఫరా జాగాగా జరుగునట్లు చేయగలరని పురపాలక సంఘమును కోరుచున్నాము.

ఎ. సుదర్శన్

హైదరాబాద్

* * *

## టెక్నికల్ స్కూలు విద్యార్థుల ఇక్కట్లు

ఆర్యా!

1966 సుచి ప్రారంభమయిన జూనియర్ టెక్నికల్ స్కూలు పరీక్షలలో మూడవ తరగతిలో పాసైన విద్యార్థులకు పాలిటెక్నిక్‌లలో సీట్లు ఇవ్వడములేదు. ఈ విద్యార్థులు సి. యు.సి. చదవడానికి వీలులేదు. లేక పనిచేసుకోడానికి ఐ. టి. ఐ వారు కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ వారు ఈ మూడవ తరగతితోఉత్తీర్ణులైన సవారికి పాలిటెక్నిక్‌లో సీట్లుగాని లేక ఏదైనా సాంకేతిక రంగంలో ఉపాధికాని చూపగలరని కోరుచున్నాము

రామచంద్ర

చంద్రశేఖర్

రంగనాథన్

మల్కాజ్‌గిరి

* * *

## రేడియోలో శ్రోతలు కోరిన పాటలు

ఆర్యా,

ఆకాశవాణి హైదరాబాద్. విజయవాడ రేడియో స్టేషనుల నుండి 2గంటలకు వెలువడుచున్న "విజ్ఞప్తి"కార్యక్రమం సోమవారము మంగళవారము గురువారము ఆదివారాలలో కూడ ప్రసారం చేయాలని ప్రతిరోజు రాత్రి 8 గంటలనుండి 9 గంటలవరకు శ్రోతలు కోరిన పలిమ పాటలు చెప్తూపాటలతో పాటు వారిపేర్లు, ఊరు పేర్లు ప్రసారం చేసిన యెడల శ్రోతలకు మరింతఉత్సాహం వుంటుందని రేడియో అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

పదిహేను కోశల కోసమాత్రి అతిథి రమణాతో సంతోషిస్తూ చిత్రప్రసారం చేయాలని ఆకాశవాణి అధికారులను కోరుచున్నాము.

డి. కిషన్

యం.హెచ్.పి. నారాయణ

నిజామాబాద్

* * *

## విద్యా శాఖాధికారులకు విజ్ఞప్తి

ఆర్యా,

నాగర్ కర్నూలు తాలూకాలోని తిమ్మాజిపేట గ్రామములోని జిల్లా పరిషత్ పాఠశాలలో తగినంత ఉపాధ్యాయ సిబ్బంది లేకపోవడంవల్ల విద్యా ప్రమాణాలు క్రమక్రమంగా క్షీణించుచున్నవి హెచ్.ఎస్.సి. పరీక్షలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థుల శాతం క్రమేవీ తగ్గిపోతున్నది. ప్రస్తుతం ఈ పాఠశాలలో, పట్టభద్రులైన ఉపాధ్యాయులు, సైన్సు పరికరాలు లేనందున, ఈ పాఠశాలలోని విద్యార్థులు యితర పాఠశాలలకు వెళ్ళవలసి వచ్చుచున్నవి.

కాబట్టి విద్యాశాఖాధికారులు ప్రస్తుత పరిస్థితిని, పరిశీలించి పట్టభద్రులైన ఉపాధ్యాయులను నియమించి, సైన్సు పరికరాలను అందజేసి, విద్యార్థుల యిబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

యమ్. నిసార్ అహమ్మద్

తిమ్మాజిపేట

* * *

## కందికల్‌లో బియ్యం కొరత

ఆర్యా

కందికల్‌లో జూలై 2వతేదీనుండి నేటి వరకు రేషన్ దుకాణంలోబియ్యం లేవని దుకాణదారు ప్రతిరోజు చెబుతూ వచ్చుచున్నాడు. బియ్యం లేకుండ పల్లె ప్రజలు పూటా అగచాట్లు పడవలసి వస్తున్నది.

మరికొద్దిరోజులు బియ్యం జారీ చేయలేదాళ్ళ గ్రామంలో సంఘటనా పరిణామం జరుగుతున్నదని మంత్రి గారు ప్రకటించారు. మరి కందికల్ రేషన్ దుకాణంలో బియ్యం లభించడం లేదెందుకో అధికారులు పరిశీలించాలి.

మేరల కేశవులు

[illegible]

## అప్పంపేట విద్యార్థి సంఘం ఎన్నికలు

అప్పంపేట విద్యార్థి సంఘానికి దిగువ పేర్కొన్న ఎన్నికైనారు. ఎ. బాబూజీ అధ్యక్షులు, ఎస్. నాగభూషణం కార్యదర్శి, టి. రాజనారాయణ సంయుక్త కార్యదర్శి, టి. రామమూర్తి జిల్లా కార్యదర్శి (శ్రీ [illegible] కార్యదర్శి [illegible] [illegible]

[illegible]

## వేతనాల స్తంభనను ప్రతిఘటించాలని ఎ.ఐ.టి.యు.సి నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 9 (పి. టి. ఐ.)

వేతనాల స్తంభనకై ప్రభుత్వం పూనుకోవడం, దేశంలో పెచ్చరిగిన ఆర్థిక సంక్షోభం ఐదువుకార్మిక సంఘటనీ కార్మికవర్గంపై పెంపుడానికై కూడ్చువాపడం చేస్తున్నయన్న మేనిఫెస్టు, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వ్యాఖ్యానించింది.

ఏ. ఐ. టి. యు. సి. వర్కింగ్ కమిటీ ఇక్కడ జరిగిన సమావేశం ప్రకటనలో పై విధంగా విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం పన్ని నవలలో, కార్మికులు గెలిచిన ముఖ్యమంత్రులు కూడా పడిపోయినారని ధరలు పెంచి వేస్తుందని ప్రభుత్వం అంతవరకు చేసిన వాగ్దానాలు ఆచరణలో శూన్యంగా తయారైనవనీ, శ్రామికులను జాతీయం చేయడంతకాలం ధరల స్తంభన సాధ్యం కాదని ఈ ప్రకటనలో వివరించారు.

వేతనాల స్తంభనకు, కరువుభత్యం స్తంభనకు ప్రభుత్వం చేస్తున్న యత్నాలను "ఆదాయ విధానం" పేరిట ఆచే వర్గపరిధి దొడ్డదారిన ప్రవేశపెట్టడానికి చేసే ప్రయత్నాన్ని పి. ఐ. టి. యు. సి. తన సర్వశక్తిని కూడగట్టుకొని ప్రతిఘటిస్తుందని ప్రకటించారు.

# అస్సాం, బెంగాల్ రాష్ట్రాలలో పెక్కుచోట్ల ఉధృతంగా వరదలు

### అనేక గ్రామాలు జలమయం, రైళ్ళు, బస్సుల రాకపోకలు నిలిపివేత: పంటలకు నష్టం

మిలాంగ్, జూలై 9

ప్రమాదపు జూలై. దాని ఉపనదులు అస్సోం కొండాంగత మూడు రోజులను డి ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. వీటి వరదలవల్ల అస్సాంలోని 12 ప్రాంతాలలో విశాల భూభాగాలు మునిగి పోయాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో రైళ్ళు, బస్సుల రాకపోకలు నిలిచి పోయాయి అని నేడిక్కడ ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

అస్సోం రాష్ట్ర పంటలలో నుంటికి 80 వంతుల కోత ఇప్పటికే పూర్తి అయింది అని ఆయన చెప్పారు.

ఉపగతి పాక్షికంగా వరదలవల్ల ఎన్. ఎఫ్. రైల్వేలోని సిలిగురి – అలీపూర్ ద్వార్ సెక్షన్పై రాల్ గాంవ్, హోసిమారా స్టేషన్లమధ్య మీటర్ గేజి రైలుమార్గం అనేచోట్ల తెగిపోయింది. అస్సాంలోని దేశంలోనికరా ప్రాంతాలకు నడిచేగెట్ నేరు రెండవరోజున కూడా నడుపలేదు. ఇంద్ర ప్రాంతాలకు వెళ్ళవలసిన బస్సులు ప్రయాణీకులు గౌహాటీ మధ్యలోనే వాపస్ వస్తున్నారు. న్యూఢిల్లీ పాయ్ నుంచి, న్యూ జలపాయ్ గుడి స్టేషన్లకు చేరుతున్నారు.

ఉత్తర కామరూప్ లోనున్న రెండు ముఖ్య ఉపనదులు అతి ప్రమాదకరంగా ఉప్పొంగుతున్నాయి. జనజీవితానికే ఏకరూపిస్తే గట్టుదాటి ప్రవహించి అనేక పరిసరాలలతో సహా విశాలభూభాగాలను వరదలలో ముంచివేశాయి. అనేక రోడ్డుపై, వరదనీరు నోకాలు ఎత్తున ప్రవహిస్తున్నది. నిన్నటినుండి రోడ్డు వైరాకాపోకలు నిలిచిపోయాయి. వరదనీరు ఉత్తర కామరూప్ లోని కొన్ని గ్రామాలలో ఇండ్లల్లోకి కూడా ప్రవేశించింది.

అస్సాం రాష్ట్రంలోని లఖీమెపూర్, శివసాగర్, కామరూప్, నవగాంగ్, గోవేపాడా, రంగ్రాంగ్ జిల్లాలలో బ్రహ్మపుత్రానది, దాని ఉపనదుల పొంగు పెరుగుతూనే ఉంది.

### ఉత్తర బెంగాల్ లో కూడా వరదల ఉధృతం

ఉత్తర బెంగాల్ ప్రాంతంలో గత కొద్దిరోజులుగా వర్షాలు విపరీతంగా కురిశాయి. ఈ ప్రాంతంలోని నదులన్నీ కాల్ జాని, తోర్సా, తీస్తా, మానసాయి మహోధృతంగా పొంగుతున్నాయి అని కూచ్ బిహార్ నుండి వార్త అందాయి. కాలిజానదికి అలీపూర్ ద్వార్ పట్టణాన్ని, దాని పరిసర ప్రాంతాలను ఖోల్టా గాంవ్ మాన్ ముంచి వేసింది. తోర్సానది వరదలవల్ల టాకాగాంవ్, మధుపూర్ గ్రామాలు మునిగిపోయాయి. తీస్తానది వరదలకు మెటిగంక్ లోని, అండాంగ్, కోల్లీ బాడీ, హాయిస్తి ప్రాంతాలు, మానసాయినది వరదలకు రంగమతి గ్రామంవద్ద ఫస్ కాటాసిల్ దంగా రోడ్డుపై అధిక భాగం మునిగిపోయాయి.

మానసాయి వరదలలో రంగమతి గ్రామంలోని 40 కుటుంబాలు చిక్కుకుపోయాయని కూచ్ బిహార్ డిప్యూటీ కమిషనర్ నేడు చెప్పారు. వారిని రక్షించడానికి ఇతర ప్రయత్నాలుఫలించకపోతే సైనికుల సహాయాన్ని తీసుకుంటామని ఆయన చెప్పారు.

ఈ వరదలవల్ల అనేక ప్రాంతాలలో రైళ్ళు, బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి.

ఈ వరదలవల్ల కోతకువచ్చిన పంటలు చాలా భాగం నష్టమైనట్లు వార్తలు అందాయి.

కూచ్ బిహార్ లో గత 24 గంటలలోనూ సుమారు 15 అంగుళాల వర్షం కురిసింది.

# అవేదన్ ప్రత్యేకత ఏమిటి?

# ఆశ్చర్యకర ఎపెప్

### తలపోటు, రొంపా, ఫ్లూలనుంచి సత్వర, సురక్షిత, నిశ్చిత నివారణ కలిగిస్తుంది.

ఎపెప్ చేర్చడం మూలంగా, అవేదన్‌కు, బాధలూ, నొప్పులూ తొలిగించడంలో ఒక విశేష శక్తి సమకూడుతుంది. అవేదన్‌లో కలిసిన ఎపెప్ తక్షణం పనిచేస్తుంది. సత్వరం నివారణ కలిగిస్తుంది. అంతేకాక-తలపోటు బిళ్లలన్నింటి కంటె అవేదన్ను సురక్షితమైనదానిగా చేస్తుంది. చెడ్డఫలితాలు కనబడవు.

**ఆశ్చర్యకర ఎపెప్ గల అవేదన్ అంటే, సత్వర, సురక్షిత నిశ్చయ నివారణం.**

అందుచేతనే ఇప్పుడు చాలామంది డాక్టర్లు తలపోటు, పంటిపోటు, పీపుపోటు, కండరాల నొప్పులు, రొంపా, ఫ్లూ, స్త్రీల కష్టదినాలలో, తదితర సాధారణ నొప్పులూ బాధలకు ఎపెప్ గల అవేదన్ను వాడమనడంలో ఆశ్చర్యంలేదు.

మోతాదు: 1-2 టాబ్లెట్స్.

* ఎస్-ఎసిటిల్-పి-ఎమినోఫినాల్

# అవేదన్

III. SQUIBB నారాదాయి కెమికల్స్

* ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇంకార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు. విక్రయం, దీని లైసెన్సు ఉపయోగపరుచు కరంకరంగ్ ప్రేమింగ్ త్రయువేల్ లిమిటెడ్.

shilpi sc 44/67 Tel.

## సిక్కిమ్, భూటాన్‌లను కబళించడానికి చైనా కుట్ర

### మాస్కో రేడియో ప్రసారం

టోకియో, జూలై 9 (ఎ. పి.)

చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ మావో సేటుంగ్ తన సాంస్కృతిక విప్లవ వధకాలను సిక్కిమ్, భూటాన్‌లలో అనుసరిస్తున్నారని మాస్కో రేడియో ప్రసారం చేసింది.

ఈ రెండు రాజ్యాల సరిహద్దులలోను చైనా సైనికులు రెచ్చగొట్టే కార్యకలాపాలు ప్రారంభించాయనీ, విప్లవనిక కార్యకలాపాలలో ప్రత్యేక శిక్షణ పొందిన ఒక సైనిక పటాలాన్ని చైనా-భూటాన్ సరిహద్దులకు తరలించినదని, టిబెట్ లోని సరిహద్దులలోని అశ్రిత ప్రదేశాలను ఉపయోగిస్తూ, మాస్కో రేడియో ప్రసారం చేసింది.

1960 నుండి ప్రతివారం సిక్కిమ్ సరిహద్దు గస్తీ దళాలపై చైనా సైనికులు కాల్పులు జరుపుతూనే ఉన్నారని కూడా మాస్కో రేడియో ప్రకటించింది.

## వాణిజ్యబ్యాంకులనుండి నీటిపారుదల పథకాల కోసం రుణాల సేకరణ

### రాజస్థాన్ ముఖ్యమంత్రి సుఖాడియా సూచన

జైపూర్ జూలై 9 (పి.టి.ఐ)

నీటిపారుదల పథకాలను, గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పథకాలను వాణిజ్య బ్యాంకులచేత్తులలో కొంతభాగాన్ని సరసమైన వడ్డీరేట్లపై పొందడానికి ప్రయత్నించాలని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌కు సూచించినట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా చెప్పారు. ఈవిషయాన్ని పరిశీలిస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు కూడా శ్రీ సుఖాడియా చెప్పారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొని శ్రీ సుఖాడియా నేడు ఇక్కడికి తిరిగివచ్చారు. 18 మాసాలలోగా ఫలితాన్నిచ్చే నీటిపారుదల పథకాలకు డబ్బు సమకూర్చడానికై అవసరమైతే లోటు బడ్జెట్ పద్ధతిని అవలంభించాలని కూడా ఆయన సూచించారు.

## సోవియట్ మాజీప్రధాని కృశ్చేవ్ అనామకంగా జీవిస్తున్నస్థితి

న్యూయార్క్, జూలై 10 (ఎ.పి.)

సోవియట్ మాజీ ప్రధాని కృశ్చేవ్ మిత్రుడు మాస్కో నగరంనకు పశ్చిమంగా 15 మైళ్ళ దూరాన పెద్ద ఆవరణలోని 10 ఇళ్ళలో ఒక దానిలో దేశ జీవితానికి, సంఘటనలకు దూరంగా, ఏకాకిగా జీవితం గడుపుతున్నారని ఒక అమెరికన్ పత్రికలో ప్రచురితమైన వత్తిళ్ళ వ్యాసం వర్ణించింది. కృశ్చేవ్ ఆయన కార్యక్రమాలు ఇంతమేరకే ఉన్నారు.

కృశ్చేవ్ రాజకీయంగా మహోన్నత దశలో ఉన్నప్పటి ఆయన సహచరులు అసూయాయులునైతం "భయంకరమైన అంటువ్యాధి రోగిగా భావించి ఆయనను తప్పుకొంటున్నట్లు" కనిపిస్తుంది.

"పెరెడ్" పత్రిక సంపాదకుడు ఈ వ్యాసం రచించారు. ఒకానొక రష్యన్ మహిళా ఇర్మిల్లు ద్వారా తనకి సమాచారం తెలిసినట్లు ఆయన పేర్కొన్నారు ఆ మెపేరు ఆయన వెల్లడించలేదు. కృశ్చేవ్ అల్లుడు "ఇజ్వెస్తియా" మాజీ సంపాదకుడు మాత్రం కాదని ఆయన వివరించారు. కృశ్చేవ్ పదవీ నంతరం అల్లుడు పదవిని కోల్పోయి చిన్న ఉద్యోగంలో ప్రస్తుతం ఉన్నారు.

కృశ్చేవ్ నేడు అనామకుడుగా జీవిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ వ్యాసంలో ఇంకా యీ క్రింది వివరాలు ఉన్నాయి.

ఆ ఆవరణలో 10 ఇళ్ళున్నాయి. గేటు వద్ద కాపలా ఉన్నది. అందులో ఒక్క ఇంటిలో కృశ్చేవ్ దంపతులు నివసిస్తున్నారు, వారి ఇంటిలో నాలుగు గదులువంటకు భోజనాలకు తగిన వసతి ఉన్నాయి.

కృశ్చేవ్ దంపతులకు నలుగురు పిల్లలు, ఇద్దరు కొంటు పాళ్ళు, ఇద్దరు కాలు డ్రైవర్లు వారికి సేవచేస్తున్నారు. వారందరికీ ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తున్నది. కృశ్చేవ్ కు నెలకు 550 రూబుల్స్ పింఛన్ అందుతున్నాయి.

కృశ్చేవ్ లో నేడు దైర్యం పట్టిపడుతున్నది. ఆయన నరాలు సన్నగిల్లి మరణం ఆయనను కలుసుకోనే వారు బహు కొద్ది మంది మాత్రమే ఉన్నారు. వారు స్నేహితులు ఎవరో ఒకరు వచ్చి కలుసుకుంటారు. ఆయన ఇంటికి సమీపంలోనే ఉంటూ కూడా ఇదివరకటి సన్నిహితులెవరూ చరులు నైతం ఆయనను తప్పించుకుని తిరుగుతుంటారు.

కాలక్షేపానికై కృశ్చేవ్ సందర్శకులతో గడపి ప్రసంగించారు. స్వయంగా ఇంటి పనులు కూడా చేస్తుంటారు పోలీసులతో బాగా మసలుకోవడం నేర్చుకున్నారు.

1964లో పదవీచ్యుతుడు కావటంతో మానసికంగా ఆయన బలహీనుడైపోయారు. ఆరు నెలలపాటు ఇంటిలో ఏ పనీ చేయకుండా వెక్కిళ్ళు పెట్టుకుంటూ గడిపారు. ఆయన బరువు 32 పౌండ్లు తగ్గింది. అంతకుముందున్న వ్యక్తిగా కనిపించలేదు. ఆయన కళ్ళ కోళ్ళ సంబంధమైన జబ్బు రావటంతో శస్త్ర చికిత్స చేయించారు.

రష్యాలో ఎక్కడికైనా వెళ్ళే స్వేచ్ఛ ఉన్నా నగరానికిపోయి అరిగుంటనేపు గడిపివస్తుంటారు.

ఆహార విషయంలో మాత్రం నియమాలను ఉల్లంఘించి అయినకు విరుద్ధంగా ఉన్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత పదో పుస్తకం చదువుతూ గడుపుతారు. సాయంత్రం పూట ఇంట్లోనే వున్న 16 ఎమ్.ఎమ్. ప్రొజెక్టర్ పై ఆయనకు ఇష్టమైన డాక్యుమెంటరీ చిత్రాలు చూపుతుంటారు. 1917-18 విప్లవంనాటి డాక్యుమెంటరీ చిత్రాలంటే ఆయనకు ఇష్టం.

"కృశ్చేవ్ ఇప్పటికీ బాగా తన్నుకోగలిగి అనే చెప్పాలి. అంటే ఉన్నతపదవి కోల్పోయి అనామకంగా జీవించవలసి వచ్చినా, చంద్రమండలానికి, ఉదితర గ్రహాలకు మానవులు చేరుకోవాలన్నా, భూమిపై స్వర్గాన్ని ఆవిష్కరించాలన్నా కమ్యూనిజమే సర్వశ్రేష్ఠమైన మార్గమనే ఆయన అచంచల విశ్వాసం ఏమాత్రం సడలలేదు."

## నక్సల్‌బారిలో త్వరిత గతిన చర్యలకు ప్రధాని సూచన

న్యూఢిల్లీ జూలై 9 (పిటిఐ)

బిటిఎస్ సంస్థకు చెందిన కలకత్తా ట్రామ్‌వేస్ యాజమాన్యాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింటానికి దారితీసిన పరిస్థితులకు పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ప్రధానిఇందిరాగాంధీకి నేడిక్కడ వివరించారు.

అధికార పూర్వకమైన ప్రతిపాదన వచ్చినప్పుడు కేంద్రం ఆమోదించగల పని ప్రధాని ఆయనకు తెలిపారు.

నక్సల్ బారి పరిస్థితి గురించి ఆమెకు వివరిస్తూ ప్రభుత్వంనిర్ణయించిన చర్యలవల్ల ప్రస్తుతం శాంతి నెలకొనగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. బిల్లు చట్టరూపం గతిన చర్యలు పైకాలనీ లేని పక్షంలో తీవ్ర వాదుల స్థితి బలపడవచ్చునని ప్రధాని సూచించినట్లు తెలుస్తున్నది.

## కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖపద్ద దాచివున్న ఆయుధాల పట్టివేత

శ్రీనగర్, జూలై 9 (యుఎన్ఐ)

ఇటీవలి భారత,పాక్ పోరాటంనాటి యుద్ధవిరమణ రేఖ సమీపంలో దాచివున్న ఒక మందుగుండు పెట్టెలను కాశ్మీర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఆ తుపాకి, గుర్రపు లేపేలేవు. అయితే అది దాచివున్నచోట కనుగొనిన వస్తువులు గతపోరాటం కాలంలో కాశ్మీర్ లోకి ప్రవేశించిన అతి క్రమణ దారులు తమ కథానాయకుడైన షేఖ్ అబ్దుల్ హమీద్ అనే పేరు వైన్యాక్రమంలో వాటిని కిందకు వెళ్ళినట్లు తెలిపారు. ఈ సందర్భంలో మరోముగ్గురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## కలపకుర్తి రైతులకు టాంగనీకా వేరుశెనగ విత్తనాల సరఫరా

వనపర్తి నగర జూలై 10

కల్వకుర్తి పంచాయితీ సమితి, ఒక సహకార సంఘం ప్రయత్నం సమావేశం, జూలై 8వ తేదీ, పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎల్. పాండురంగారెడ్డి అధ్యక్షతలో జరిగింది.

సమావేశంలో, వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖలవారు, అమలు జరిగిన కార్యక్రమాలను వివరించారు. టాంగనీకా రకపు వేరుశెనగ విత్తనాలను వ్యవసాయ దారులు అలవర్చుకోవాలని తీర్మానించి, 4,000 రూపాయల రుణాన్ని కేటాయించారు.

అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఈ సంవత్సరం ప్రవేశపెట్టేందుకై ఇ.ఆర్.8 రకాన్ని విత్తనాలను కొద్ది కాలంలోనే రైతులకు సరఫరా చేయగలమని కె.డి.ఎ. తెలియజేశారు.

వ్యవసాయదారులలో అధికారులు తగినంతగా సహకరించి, ఆహార ఉత్పత్తి వృద్ధిచేయాలని రంగారెడ్డి అన్నారు.

## తప్పనిసరి డివిడెండ్ల పంపిణీ నుండి మినహాయింపు

న్యూఢిల్లీ, జూలై 10

ఆదాయపు చట్టంకింద తప్పనిసరిగా డివిడెండ్లను పంపిణీచేయవలసిన అవసరం లేకుండా ఎగుమతి వ్యాపారాన్ని కొనసాగిస్తూ కొద్దిమంది నిర్వహించే జాతీయ కంపెనీలను మినహాయిస్తూ ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేసింది.

ఈ దేశంనుంచి కేర్కక సరకులు లేదా వస్తువుల ఎగుమతి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీలకు, విదేశాలలో నిర్మాణ కార్యకలాపాలను, ఇతర కృషిని కొనసాగిస్తున్న కంపెనీలకు ఇది వర్తిస్తుంది.

పన్ను విధింపునకు సంబంధించిన 1967-68 సంవత్సరంనుంచి ఇది అమలులోకి వస్తుంది. ఎగుమతి మార్కెట్టును పెంపొందించి, ఎగుమతి వ్యాపారాన్ని మెరుగుపరుచుకునేందుకుగాను వచ్చిన లాభాలను తిరిగి వ్యాపారంలో వినియోగించుకునేట్లు చేయడమే ఈ కంపెనీలను ఈ విధంగా మినహాయించడంలో ఉద్దేశం.

# అనుమతి లేనిదే వ్యవసాయ శాఖుల త్రవ్వకంపై నిషేధానికి ప్రభుత్వయోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 10

ప్రస్తుతం ఉన్న వ్యవసాయ బావుల లోన్ పేట్ పథకం వలన అవకతవకలు ఉన్న సందర్భాలలో కొన్ని బావుల త్రవ్వకాన్ని నిషేధించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

రాష్ట్ర శాసన సభలో నేడు శ్రీ మీర్ జిల్లా ప్రశ్నకు సమాధానం ఇస్తూ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అమృతరెడ్డి యీ విషయం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా వ్యవసాయ బావుల త్రవ్వకాన్ని అనుమతించరాదని రాష్ట్ర మంత్రి వర్గానికి తాను సూచించినట్లు శ్రీ అమృతరెడ్డి చెప్పారు.

కడప జిల్లా పులివెందుల తాలూకాలో నీటి పెద్దడిని గూర్చి ప్రస్తావిస్తూ, గత ఆరు సంవత్సరాల కాలంలోను సుమారు 8 వేల బోరుకాలు ప్రాంతంలో వారిజ తోటలు పెంచడం జరిగినదని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో 1500 నూతన బావులు త్రవ్వడం జరిగిందని అయినప్పటికీ పంటలకు నీరు సమృద్ధిగా సరఫరా కావడం లేదని మంత్రి అన్నారు.

నీటి కొరతవల్ల పంటలకు అపారనష్టం కలుగుతున్నదని మంత్రి అంగీకరించారు. ఈ తాలూకా రైతులకు బావుల త్రవ్వకానికి పరికరాలు సరఫరా చేయడంవంటి కార్యక్రమాలద్వారా సహాయం చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని శ్రీ అమృతరెడ్డి అన్నారు. ఈ తాలూకా రైతులకు అధిక సహాయం చేయడానికి మంత్రి అంగీకరించారు.

పులివెందుల తాలుకా రెండవదశ పథకం తాలుగవ ప్రణాళికలో చేర్చినట్లు కూడా ఆయన చెప్పారు.

—(*)—

## ఇంజనీరింగ్ సిబ్బందికి మంత్రి రాఘవులు సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 10

కుటీర పరిశ్రమలను, సెలకొల్పవలసినగా ఉద్యోగాలనుండి తొలగించబడిన ఇంజనీర్లకు సిబ్బందికి విద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులు సలహా ఇచ్చారు. దానివల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడమేకాక వారికి ఉపాధి లభించగలదని శ్రీ రాఘవులు అన్నారు.

ఉద్యోగాలనుండి తొలగించిన సిబ్బందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు చూపించడానికై ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తున్నదని, అయినప్పటికీ అందరికీ ఉద్యోగాలు చూపించడం సాధ్యం కాకపోవచ్చునని శ్రీ రాఘవులు అసెంబ్లీలో నేడు చెప్పారు.

## ఉపగ్రహ ప్రయోగంలో అమెరికాకు మరో విజయం

కేప్ కెనెడి, ఫ్లోరిడా, జూలై 10

అమెరికా వైమానిక దళానికి చెందిన టైటాన్-3సి రాకెట్ గడచిన వారాంతంలో ఒకేసారి ఆరు ఉపగ్రహాలను ప్రయోగించింది. ఈ ఉపగ్రహాలు భూమికి చాలా ఎత్తున వివిధ కక్ష్యలలో ప్రవేశించి ప్రదక్షిణలు చేస్తున్నాయి సైనిక వార్తా ప్రసారాలకు ఇవి ఉపయోగపడతాయి.

ఈ శక్తివంతమైన రాకెట్‌ని శనివారంనాడు కేప్ కెనెడి నుంచి ప్రయోగించారు. ఇది భూమికి నూరు మైళ్ళ ఎత్తుకు వెళ్ళి ప్రదక్షిణలు ప్రారంభించింది.

తరువాత ఆరు గంటలకు క్లిష్టమైన అనేక సంకేతాలు పంపి ఈ రాకెట్ ఒక దాని తరువాత ఒకటి ఆరు ఉపగ్రహాలను విడుదల చేసింది. ఇవి భూమికి 20,000 మైళ్ళ ఎత్తున ప్రదక్షిణలు ప్రారంభించాయి.

ఈ రాకెట్ దానికి నిర్దేశించిన పనులను సాఫీగా సాగించినట్లు కేప్ కెనెడీ కంట్రోల్ కేంద్రం ప్రకటించింది.

ఈ ఆరు ఉపగ్రహాలలో మూడు, ఇంతకు ముందు వార్తాప్రసారాల నిమిత్తం రక్షణశాఖవారు ప్రయోగించిన 15-ఉపగ్రహాలతో చేరుతాయి.

ఈ వార్తాప్రసారాల తాలూకు పబ్లిక్ ప్రాంతవిభాగం శనివారంనాడు పని ప్రారంభించినట్లు రక్షణశాఖ వార్తాప్రసారాల విభాగం ప్రకటించింది అమెరికా ప్రధాన భూభాగంలోనూ, హవాయిమధ్యనూ, పసిఫిక్-మధ్యమాగల సైనికవార్తా ప్రసార కేంద్రాలకు ఈ వ్యవస్థ ద్వారా త్వరితత్వరగా సంకేతాలు పంపుకోవచ్చు.

వచ్చే శరదృతువులో భూ గో శాస్త్రపరంగా ఈ వార్త ప్రసారవ్యవస్థ పని ప్రారంభిస్తుంది.

శనివారంనాడు ప్రయోగించిన మిగిలిన మూడు ఉపగ్రహాలు భవిష్యత్తులో వార్తాప్రసారాలకు, సైనిక ఉపగ్రహాలకు, ఇంజనీరింగు, శాస్త్రవిషయాల పరిశోధనకు ఉపయోగపడతాయి.

## నగరంలో కోకా-కోలా ఫ్యాక్టరీ నిర్మాణం

హైదరాబాద్, జూలై 10

హైదరాబాదులో నిర్మాణం పూర్తి అవుతున్న కోకా-కోలా ఫ్యాక్టరీని ప్రారంభించే నిమిత్తం కోకా-కోలా ఎగుమతి కార్పొరేషన్, న్యూఢిల్లీ ప్రాంతీయ మేనేజరు శ్రీ డేవిడ్ మెహతా నేడిక్కడ మే, జూలై 8వ తేదీన హైదరాబాదుకు వచ్చారు.

## మద్రాసులో నగర అభివృద్ధి సప్తాహం

మద్రాసు జూలై 10

మద్రాసు నగరంలో, యీనెల 3వ తేదీనుంచి 9వ తేదీవరకు నగరఅభివృద్ధి సప్తాహం జరిగింది. "నగర విస్తరణ యు.ఎస్.ఎ." అనే ఒక ప్రదర్శనకు ప్రారంభోత్సవం సందర్భంలో మద్రాస్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టి.ఎ. అణ్ణాశంకర్ నగరాభివృద్ధి సప్తాహం లక్ష్యాలను వివరించారు.

బిల్లా కేంద్ర గ్రంథాలయంలో జూలై 3వ తేదీన ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిగింది. మద్రాసు ప్రభుత్వం పశారోగ్య శాఖ మంత్రి శ్రీ ఎస్. జి. సాదిక్ పాషా దీనికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సప్తాహాన్నందర్భంలో "నవభారతంలో నగరాభివృద్ధి" అన్న అంశంపై జూలై 6వ తేదీన దాసప్రకాశ్ హోటల్‌లో ఒక విద్యార్థిగోష్ఠి జరిగినది.

భారత లోన్ ప్లానర్స్ ఇన్‌స్టిట్యూట్ తాలూకు మద్రాసు ప్రాంతీయ కార్యాలయంవారూ, అమెరికా సమాచార కార్యాలయం వారూ కలిసి ఈ గోష్ఠి ఏర్పాటు చేసారు. నగర జీవితి విషయాలను గూర్చి ఇందులో చర్చిస్తారు. యు.ఎస్.ఐ.ఎస్. డైరెక్టర్ పాల్ కె - మాకిన్ సదస్యులకు స్వాగతంచెప్పారు. మద్రాస్ లోన్ ప్లానర్స్ ఇన్‌స్టిట్యూట్ చేర్మెన్ శ్రీ సి. గోవిందస్వామినాయర్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఆ రోజు సాయంత్రం జరిగిన సభకు చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ జె. ఎస్. ఖంగో అధ్యక్షత వహించారు. లోన్ ప్లానింగు కార్యాలయానికిచెందిన శ్రీ కె. విశ్వనాథమూర్తి, మీర్‌పేట్‌లోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ క్లియరింగ్ హౌస్ కు సంబంధించిన సంపాదకుడు-రచయిత అగు శ్రీ మెరియన్ జోసా ప్రసంగించారు.

## ఫ్లోటిల్లా సిబ్బంది సమ్మె పరిష్కార యత్నాల విఫలం

బొంబాయి, జూలై 10 (యు.ఎన్.ఐ)

బొంబాయి నౌకాదళపులోని ఫ్లోటిల్లా సిబ్బంది సమ్మె పరిష్కారానికి లోక్ సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాదిలక్ర్ కరిపిన యత్నాలు విఫలమైనాయి.

ఫ్లోటిల్లా అలవెన్సు మెరుగైన, కార్మికుల సాధారణ గత 130రోజులుగా ఆందోళనలు సమ్మె జరుపుతున్నారు.

మిరప పంటలకు ఇంతకు ముందులేని సరిక్రొత్త రకమైన రక్షణ!



బాటా పైసన్ ఉత్పత్తి

# రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక పంటలకు ఇంతకుముందులేని సరిక్రొత్త రక్షణ నిస్తుంది. ఆకులు, వేళ్ళ ద్వారా అది పీల్చుకొంటే మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు ఉంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు క్రాగే, ఏ పీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సర్వక్రిమి సంహారిణి— మనుష్యులకు హానికరమైనది కాదు.

బాటా పైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుటలో భారతీయ వ్యవసాయదారులకు సహాయపడినదని తెలిసిన విషయమే. ఇంతకేళ్ళలో రోగోర్ తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించారు.

రోగోర్ వాడండి— మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి— మీ మిరప పంటల మీద...అత్యధిక, మంచి పంటలను పొందుదురని నిశ్చయపరచుకోండి.

* ROGOR is a registered trade mark of Montecatini, Milan, Italy

ROGOR

TFM-28 R TEL

భారతదేశమంతటా రాలిస్ ఇండియా లిమిటెడ్ నుండి లభిస్తుంది

# చైనాతో వివాదంలో రష్యా మన వాదంతో ఏకీభవిస్తున్న సూచన

## సోవియట్ మ్యాపులలో సరిహద్దు చూపకుండా పదలిసట్టు లోక్‌సభలో చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 10 (యు.ఎన్.ఐ)

చైనా వాదనల ప్రకారం సరిహద్దులను తన పటాలలో చిత్రించకపోవడం వల్ల భారత-చైనా వివాదంలో సోవియట్ వైఖరి మనకు అనుకూలంగా మారుతున్నట్టు కనిపిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో చెప్పారు.

సోవియట్ యూనియన్ ఇటీవల ప్రచురించిన పటాలలో భారత-చైనా సరిహద్దు గుర్తింపుల గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అసలు ఆసరిహద్దులు కనిపించకుండా సోవియట్ పటాలు ప్రచురించినదని శ్రీ విభూతిమిశ్రాకు విదేశాంగమంత్రి సమాధానమిచ్చారు.

సోవియట్ యూనియన్ మరో అడుగుముందుకువేసిఆసరిహద్దు ప్రాంతం భారత దేశానికి చెందినదేనని త్వరలో తన పటాలలో మోపగలదని ఆశిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

మన వైఖరికి అనుగుణంగాసరిహద్దు పటాలను చిత్రించాలని సోవియట్ అధికారులను ప్రభుత్వం అభ్యర్థించినదా అని శ్రీ తివారి ప్రశ్నించారు.

చైనాతో తనకు మన్యత్వం కలిగే రీతిలో సోవియట్ యూనియన్‌కు భారత-చైనా వివాదం సంగతి తెలుసునని శ్రీ చాగ్లాచెప్పారు మనదేశ పటాలను తప్పుగా చిత్రి[illegible]

మన వైఖరికి సరిహద్దులు సమ్మతం కలిగే రీతిలో చైనా మారుస్తుందా అని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. మన వైఖరికి సరిహద్దులు సమ్మతం కలిగే రీతిలో చైనా మారుస్తుందా అని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు.

మన వైఖరికి సమంజసమైనదనే నమ్మకంతోటే రష్యా తన వైఖరి మార్చుకున్నదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ చాగ్లా చెప్పారు.

కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చిత్రిస్తూ అమెరికా పటం ప్రచురించిన విషయం తనకు తెలుసునని ఆ విషయాన్ని అమెరికా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళామని శ్రీ చాగ్లాచెప్పారు.

మనదేశ సరిహద్దులను సరియైనరీతిలో చిత్రించే పటాలు మనదేశంలో సరిహరా కావడానికి ప్రభుత్వం అనుమతించదని ఆయన చెప్పారు.

వాస్తవమైన సరిహద్దులనుచిత్రించని పటాలను మనదేశంలోని ప్రభుత్వ లేక ప్రైవేటురంగసంస్థలు ప్రచురించరాదనే శ్రీ మదోక్ అభిప్రాయంతో శ్రీ చాగ్లా ఏకీభవించారు. అటువంటి పటాలన్నీ మన దేశంలోనే ఒకసంస్థ సరఫరాచేసినదనే విషయం తనకు తెలియదని ఆయన చెప్పారు.

విదేశీ ప్రచురణలుకనక ఆ విధంగా ప్రచురిస్తే మన దౌత్య జ్ఞప్తులకు ఆ విషయాన్ని వాటి దృష్టికి తెస్తాయని ఆయన చెప్పారు.

ఇతర దేశాలు ప్రచురించే పటాలపై ఆధారపడి ఉండటం కంటె సరిహద్దు వివాద పరిష్కారానికి చైనాతోటి ముఖాముఖిగా చర్చలు జరపడం సముచితం కాదా అని అతివాదకమ్యూనిస్ట్ సభ్యుడు శ్రీ గణేశ్ ఘోష్ ప్రశ్నించారు.

అటువంటి పటాలను ప్రచురించకుండా చూడాలని శ్రీ చాగ్లా అన్నారు.

## ఉన్నిశాలువలపై రిబేటు తాత్కాలిక హెచ్చింపు

న్యూఢిల్లీ జూలై 10

1944 సంవత్సరపు [illegible] నియమ నిబంధనావళిలో 12-ఎ నిబంధనపై భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే ఉన్నిశాలువలు రు. మూడు మొదలైన వాటిపై రీబేటు ఎత్తివేస్తూ సూచనలు ఇచ్చేవరకు తాత్కాలికంగా పెంచారు. 1967 మార్చి 1వ తేదీనుండి ఈ కొత్త రేట్లు అమలులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన కథన వివరాలు కేంద్ర ఎగుమతి కార్యాలయం వారి తెలుసుకోవచ్చును.

## కరీంనగరం జిల్లా హిందీ సమితి సమావేశము

కరీంనగరం జూలై 10

కరీంనగరం ప్రభుత్వోన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ, జిల్లా సమితి సభ్యుల సమావేశము జరిగింది. ఆంధ్రప్రదేశ్ హిందీప్రచారసభ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్యులు అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కార్యదర్శి శ్రీ యస్. నారాయణరావు హిందీ ప్రచార సభ ఆశయములను, ఉద్దేశములను, కార్యక్రమములను, గూర్చి కొన్ని సూచనలిచ్చిరి. జిల్లా సమితి లోకల్ బైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ కె. వెంకటరామారావు అధ్యక్షుడుగను, శ్రీ రాంపాల్ లాహోటీ ఉపాధ్యక్షుడుగను, కరీంనగరం హిందీప్రచార కేంద్ర వ్యవస్థాపకులుగానున్న శ్రీ డి. ఆనందం కార్యదర్శిగను, స్థానిక సంఘ ప్రతినిధిగను మరి 6 మంది కార్యవర్గ సభ్యులుగను ఎన్నికైనారు.

## పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల అధ్యయనానికి పోలండ్ స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ జూలై 10

పోలిష్ ప్రభుత్వం, పోస్టుగ్రాడ్యుయేట్ చదువులకుగాను రెండేళ్ళ నుంచి మూడేళ్ళ పాటుండే ఐదు విద్యా సంబంధ పరిశోధనాలను, వివిధ అంశాలలో అనుభవ పూర్వక శిక్షణకుగాను ఒక యేడాది పాటుండే 25 విద్యా సంబంధ వేతనాలను మంజూరు చేసింది.

మెకానికల్ ఇంజనీరింగ్ యంత్ర పరికరాలు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ గ్లాస్ టెక్నాలజీ పేపర్ టెక్నాలజీ మొదలైన అంశాలను పఠించేవారికి ఈ విద్యా సంబంధ వేతనాలు యివ్వబడుతాయి.

ఎన్నికైన అభ్యర్థులకు నెలకు రూ.700 నిర్వహణ భత్యము కింద యిస్తారు. దీనితోటు ఉచితంగా వసతి సౌకర్యం, ప్రయాణపు ఖర్చులు పైన చిత్రీకరించబడ్డాయి.

ఈ విధా సంబంధ వేతనాల కొరకు 1967 జూలై 16వ తేదీలోగా దరఖాస్తులు పంపాలి. దరఖాస్తు ఫారాలను యిక్కడ వివరాలను "సెక్రటరీ.ఎస్. కన్జర్వేటరీ ఆఫ్ రెక్రియేషన్ "ఎ" బ్లాక్ న్యూఢిల్లీ 1" అన్న చిరునామాకు వ్రాసి అడిగి తెలుసుకోవచ్చును.

## నక్సల్‌బారీ సంఘటనలపట్ల నేపాల్ వైఖరి

కాట్మండూ, జూలై 10 (యు.ఎన్.ఐ)

నక్సల్ బారీలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లింది కాబట్టి పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్న నేపాలీల అస్తి ప్రయోజనాల విషయంలో నేపాల్ ప్రభుత్వం పోలీసు జవాన్లను ఇక్కడికి నుండి వెలువడే విఖ్యాత ఆంగ్ల దినపత్రిక 'దినపత్రాండ్' వ్రాసింది.

పాటలు లూటీలు కాలియోతాన్ని వ్యాపింపజేయడం మొదలైన అరాచక చర్యలతో భేషాలీయులను వేధిస్తున్నందుకు భారత ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని ఈ పత్రిక నేపాల్ ప్రభుత్వాన్ని కోరింది.

నేపాల్ ప్రభుత్వ ప్రతిని 'రైజింగ్' నేపాల్ కూడా ఇదే విధంగా నక్సల్ బారీ సంఘటనలను విమర్శించింది.

తక్షణ చర్యలు గైకొని పోలీసు నేపాల్ శాంతి సమస్యను ఎదుర్కొన పలసిరాగలదని ఈ పత్రిక అంతిమంగా ప్రకటించింది.

# పూర్తిగా భూమిశిస్తు రద్దు చేయాలని ప్రతిపక్షాల అభ్యర్థన

## ప్రత్యామ్నాయ మార్గం సూచిస్తే పరిశీలించగలనని రెవెన్యూ మంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 10

భూమిశిస్తును రద్దుచేసి పంటలపంపిణీ విధించాలని ప్రతిపక్షాల సభ్యులు నేడు రెవెన్యూ మంత్రులపై చర్చ సందర్భంలో సూచించారు.

ఇల్లూపమిత్తుల నిధాన కార్యదర్శి వారు అదికారాలను కలెక్టర్లకు అప్పగించి జిల్లాపరిషత్తులను రద్దుచేయాలని సూచించారు. జిల్లాపరిషత్తులు ఏర్పడ్డాక ప్రతి పనికి సభ్యులు చేరుకునేలా సూచించారు.

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పదవి పని పద్ధతి రద్దుచేయాలని, పంచాయతీ సమితులను తీసివేసి తాలూకా సమితులను ఏర్పాటు చేయాలని, వాటికి ప్రత్యక్ష పోటీల పద్ధతిద్వారా ఎన్నికలు జరుపాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సూచించారు.

వ్యవసాయాదాయపు పన్ను విధించాలని ప్రతిపక్ష సభ్యులు సూచనను కాంగ్రెస్ సభ్యులు వ్యతిరేకించారు.

శ్రీ గోవిందరావు (వి.కా) చర్చను ప్రారంభిస్తూ భూమిశిస్తును రద్దుచేసి వ్యవసాయాదాయం పన్ను విధించాలన్నారు. వ్యవసాయాదాయం పన్ను విధిస్తే ధనిక రైతులు తిరుగుబాటుచేస్తారని అధికార పార్టీ భయపడుతున్నదని ఆయన అన్నారు.

భూ సంస్కరణల వల్ల న్యాయంగా భూమి పంపిణీ జరుగలేదన్నారు. రెవెన్యూ బోర్డును రద్దు చేయాలన్న పరిషత్తు సంస్కరణల సంఘం సిఫార్సులను ఎందుకు అమలు పరచడంలో జాప్యమైందో తెలియడం లేదన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో దొంగ సారా విస్తారంగా సాగుతున్నదని కూడా ఆయన అన్నారు.

శ్రీ పోతుల సుబ్బయ్య (కాం) పరిపాలనలో అక్రమాలు జరుగ కూడా ఉండాలంటే జిల్లాలో ఏం జరుగుతున్నదీ శాసన సభ్యులకు తెలుపాలన్నారు.

గ్రామాధికారుల వ్యవస్థను పెంచాలని కూడా ఆయన కోరారు.

శ్రీ రాజగోపాలరెడ్డి (కాం) వ్యవసాయాదాయం పన్ను విధింపు ఆచరణ సాధ్యం కాదన్నారు.

ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణల నిరోధానికి యంత్రంగాన్ని పర్యవరచాలన్నారు.

శ్రీ ఆర్. మహాసంవ (డె.ప్ర) జమీందార్లకు నష్ట పరిహారమివ్వడాన్ని వ్యతిరేకించారు. జిటీవల జరిగిన సర్వేలో పేద రైతులకు నష్టం జరిగిందన్నారు.

రైతులు ఈ మధ్య మరీ అప్పులపాలై పోతున్నారని శ్రీ అచ్యుతరెడ్డి (కాం) అన్నారు. తక్కావీ లకాయిస్తే వసూళ్ళలో అక్రమ పద్ధతులు, బలప్రయోగం తగదని ఆయన అన్నారు.

శ్రీ జి. సత్యనారాయణ (కాం) జిల్లా స్థాయిలో ద్వంద్వ పరిపాలనకు స్వస్తి చెప్పాలన్నారు.

శ్రీ సూర్యనారాయణమూర్తి (కాం) కొత్తపన్నుల ప్రతిపాదనను సమర్థించారు. భూమిశిస్తు లేకుండా ప్రభుత్వం కూడా నడువవని ఆయన అన్నారు.

శ్రీ కాజా రామనాథం (డె.ప్ర) భూమిశిస్తుకు బదులు మార్కెట్ల అమ్మకానికి వచ్చే భాగ్యంపై పన్ను విధించాలన్నారు. ఈ పద్ధతి ఆచరణ సాధ్యమని, ప్రభుత్వానికి దీనివల్ల ఎక్కువ ఆదాయం రాగలదని ఆయన అన్నారు.

భూమిశిస్తు రద్దు చేయాలని శ్రీ రామనాథంఅన్నప్పుడు ప్రత్యామ్నాయ మేమిటో సూచించమని రెవెన్యూమంత్రి శ్రీ వి.వి. రాజు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉభయులూ కోరారు.

భూమిశిస్తును వ్యవసాయ ఆదాయం పన్ను ప్రత్యామ్నాయం కాజాలదని ముఖ్యమంత్రి అన్నారు. మరేదైనా మార్గం సూచిస్తే లోతుగా పరిశీలించడానికి సిద్ధమని రెవెన్యూ మంత్రి శ్రీ వి.వి.రాజు అన్నారు.

భూమిశిస్తు రద్దు చేయాలనడం "ఫాషన్" అయిపోయిందని శ్రీ పి. నరసారెడ్డి అన్నారు. భూమి శిస్తురద్దు చేసిన పక్షంలో ప్రభుత్వం అప్రస్తుత పథకాలకు ఏ విధంగా ఆర్థిక వనరులను సమకూర్చగలదని ఆయన ప్రశ్నించారు.

మెట్ట పొలాలపై శిస్తును పూర్తిగా మినహాయించాలనే సూచనను ఆయన వ్యతిరేకించారు. వాడిక్యం సంటలు అధికంగా మెట్టపొలాలలోనే పండుతాయని అందువల్ల వాటిపై పన్ను విధించవద్దని శ్రీ నరసారెడ్డి వాదించారు.

ప్రభుత్వం చేస్తున్న దానిని భూసంస్కరణలనడానికి వీలులేదని శ్రీ వి. నరసింహారెడ్డి (అ.కా) అన్నారు. దేశంలో కొద్దిమంది భూస్వాములపొలాలన్నీ టీవీ అప్పగించాలనే దేశీ ప్రభుత్వ విధానం కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

భూమిశిస్తు రద్దు చేయాలని శ్రీ రామనాథం అన్నప్పుడు ప్రత్యామ్నాయ మేమిటో సూచించమని రెవెన్యూమంత్రి శ్రీ వి.వి. రాజు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉభయులూ కోరారు.

భూమిశిస్తును వ్యవసాయ ఆదాయం పన్ను ప్రత్యామ్నాయం కాజాలదని ముఖ్యమంత్రి అన్నారు. మరేదైనా మార్గం సూచిస్తే లోతుగా పరిశీలించడానికి సిద్ధమని రెవెన్యూ మంత్రి శ్రీ వి.వి.రాజు అన్నారు.

భూమిశిస్తు రద్దు చేయాలనడం "ఫాషన్" అయిపోయిందని శ్రీ పి. నరసారెడ్డి అన్నారు. భూమి శిస్తురద్దు చేసిన పక్షంలో ప్రభుత్వం అప్రస్తుత పథకాలకు ఏ విధంగా ఆర్థిక వనరులను సమకూర్చగలదని ఆయన ప్రశ్నించారు.

మెట్ట పొలాలపై శిస్తును పూర్తిగా మినహాయించాలనే సూచనను ఆయన వ్యతిరేకించారు. వాడిక్యం సంటలు అధికంగా మెట్టపొలాలలోనే పండుతాయని అందువల్ల వాటిపై పన్ను విధించవద్దని శ్రీ నరసారెడ్డి వాదించారు.

ప్రభుత్వం చేస్తున్న దానిని భూసంస్కరణలనడానికి వీలులేదని శ్రీ వి. నరసింహారెడ్డి (అ.కా) అన్నారు. దేశంలో కొద్దిమంది భూస్వాములపొలాలన్నీ టీవీ అప్పగించాలనే దేశీ ప్రభుత్వ విధానం కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

## పాఠశాల నిర్మాణానికి అమెరికన్ శాంతిదళ పలంటీర్ల సహాయం

బెంగుళూరు, జూలై 10

ఇండియా అమెరికాల ప్రజల మధ్య ఆత్మీయ సహకారం పెంపొందుతున్నదనడానికి చిహ్నంగా బెంగుళూరు సమీపంలో ఆదర్శగ్రామాలకు ఉపయోగపడే ఒక పాఠశాల నిర్మించబడింది. దానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది.

వర్ధమాన దేశాలలో పాఠశాలలను నిర్మించి పెట్టడంకోసం అమెరికాశాంతిదళం తలపెట్టే సహకారస్వామ్యపథకాన్ని అనుసరించి ఈపాఠశాల నిర్మించారు. ఇది పెద్ద అంతర్జాతీయ స్వయంసహాయ పథకం

ఈపాఠశాల విషయంలో అమెరికన్ భాగస్వామి గ్రేస్ లూథరన్‌స్కూల్. ఇది ఇలినాయ్ రాష్ట్రం ఓక్‌పార్క్‌లో ఉన్నది. ఓక్‌పార్క్ స్కూలువిద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలసి పాఠశాల నిర్మాణం నిమిత్తం 5800 రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ పాఠశాలకు రెండు గదులున్నాయి. దీనికి మొత్తం 7500 రూపాయలు ఖర్చు అయినాయి. గ్రామస్థులు నేల, సామగ్రులు ఇచ్చి, పనిచేశారు.

బెంగుళూరులోని అనెకాల్ తాలూకాలో గ్రామ కార్యక్రమంలో పనిచేస్తున్న నలుగురు అమెరికన్ శాంతిదళం వలంటీర్లు ఈ పాఠశాల నిర్మాణానికి తోడ్పడ్డారు.

మైసూరు ప్రభుత్వంలో సహాయ కార్యదర్శి పి.జి. పురాడిక్ అమెరికన్ శాంతిదళం తాలూకా దక్షిణ ఇండియా డైరెక్టర్ పాల్ జిమ్మర్‌మన్‌లు ఉభయులూ జాయింటుగా ఈ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు.

నిర్మాణంలో తోడ్పడిన శాంతిదళం వలంటీర్ల పేరు: మిస్ ఈతెల్ సోల్మన్ (టస్‌వుడ్, టెక్సాస్): విలియం ఫాక్స్, ఎలెక్ (డెట్రాయిట్, మిచిగన్); హోవర్డ్ బెర్గన్ (పెర్కియాట్‌ప్స్ కాలిఫోర్నియా).

అమెరికా శాంతిదళం వలంటీర్లను భారతీయ అధికారులు ప్రశంసించారు. ఇటువంటి సహకారంవల్ల ఇండియా అమెరికాలమధ్య సుస్థిరమైత్రి నెలకొంటుందని వాళ్ళు అన్నారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ పురాడిక్ మాట్లాడుతూ ఇలా అన్నారు. "ఒక చిన్న అమెరికన్ పాఠశాల చేసిన ఉదార సహాయంవల్ల ఈ పాఠశాల నిర్మాణం సాధ్యమయింది. మన ప్రజలు అమెరికనులవలె కష్టపడి పట్టుదలతోపనిచేయడం నేర్చుకోవాలి".

ఇండియాలో విద్యాభివృద్ధి పట్ల ప్రజలు చూపుతున్న శ్రద్ధకుఈపాఠశాల నిదర్శనమని శ్రీ జిమ్మర్‌మన్ చెప్పారు అమెరికన్ పాఠశాల చూపినసహకారం ఉభయ దేశాల ప్రజల మధ్య మైత్రికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

కుమారి సోల్మన్, శ్రీమతి సాక్స్‌లు కన్నడ భాషలో ఉపన్యసిస్తూ, గ్రామస్థులు చూపిన సహకారానికి అభినందనలు తెలిపారు.

ఇండియాలో ఇతర ప్రాంతాలలో కూడా పాఠశాలల నిర్మాణానికి అమెరికన్ పాఠశాలలు, శాంతిదళం వలంటీర్లు తోడ్పడే కార్యక్రమాలను తయారు చేశారు.

—:(*):—

## తాళంవేసిన ఇంట్లో తుళ్ళిపోయిన శవం

హైదరాబాద్ జూలై 10 ఎ.ఎన్.ఐ.

నారాయణగూడాలో ఇవతలనుండి తాళంవేసిఉన్న ఒక ఇంట్లోకి పోలీసులు నిన్న రాత్రి వెళ్ళిచూడగా మంచం మీద కుళ్ళిపోయిన శవం కనిపించింది. మరణించిన వ్యక్తి అముల్‌రావే అనేఒక వర్తకుడి వయస్సు 63సంవత్సరాలు అతని కుటుంబం బొంబాయిలో ఉంటున్నది. అతను మాత్రం ఒక్కడే ఇక్కడ ఉంటున్నాడు. గతవారం రోజులనుండి తన దగ్గరకు ఉద్యోగులు రాకపోయేసరికి అముల్‌రావే కార్యాలయానికి ఇక్కడే ఉంటున్న అతని దగ్గరబంధువుకు వ్రాసింది. అతని ఇంటికి వెళ్ళి చూడగా ఇంటికాళీ వేసిఉంది. ఇంట్లోనుండి దుర్వాసన కొడుతున్నది. వెంటనే వెళ్ళిపోలీసులకు తెలియజేశాడు పోలీసులు వచ్చితాళం తీసిలోపలికి వెళ్ళిచూడగా మంచంమీద పూర్తిగా కుళ్ళిపోయిన శవం పడిఉన్నదట. వస్త్రపు లేవీ పోయినట్టు లేదు. ఇంటి తాళాలుగాని, విలువైన దెబ్బల గుర్తులుగానీ లేవు. కారణాన్ని పరీక్ష కోసం పంపారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌వారు దర్యాప్తు జరుపుతున్నారు

## నిజామాబాద్ జిల్లా పంచాయతీ సమితుల సమావేశాలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు జూలై 10

నిజామాబాద్ పంచాయతీ సమితి సమావేశాలు ఇటీవల సమావేశమై, అధికారులుబడి పంటల పండించి రైతులకు 1212 మెట్రిక్ టన్నుల అమోనియా సల్ఫేటు సప్లయి చేయుటకు 10 గ్రామాలలో రూ16,000/-ల ఖర్చుతో 8 బావులు మరియు రూ. 20,000/-ల ఖర్చుతో రోడ్ యిరు ప్రక్కల డ్రైనులు నిర్మించుటకు, చిన్న తరహా నీటిపారుదలను జాగుచేయుటకు పరిదిలవల్ల కలిగే నష్టాలను తిరిగి నిర్మించుటకుగాను రూ 46,000/-లను మంజూరు చేశాయి. మద్నూరు పంచాయతీ సమితి యిటీవల సమావేశమై 17 గ్రామపంచాయితీల అప్పులను మంజూరుచేసినది. రూ. 20,000/-ల ఎక్కువ కాలువడినివ్వే "స్పైడ్" విత్తనాలను రైతులకు సప్లయిచేయుటకు. రూ. 15,000/-ల సామానును సోషియల్ వెల్‌ఫేర్ హాస్టలుకు సప్లయి చేయుటకు కూడా నిర్ణయం తీసుకున్నారు. దోమకొండ పంచాయతీ సమితి సాంవత్సరిక లెక్కలను, 1966-67 అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టును మంజూరుచేసింది. యీ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి మరియు జిల్లా విద్యాధికారి కూడా పాల్గొన్నారు.

—:(*):—

## సమాచారశాఖలో సాంస్కృతిక సంస్థల సంబంధాల విభాగం

హైదరాబాద్ జూలై 10

సాంస్కృతిక కార్యక్రమాలు, సాహిత్య, ఆటలు, వ్యాయామం, వ్యాయామశాలలకు సంబంధించిన సంస్థలతో నిరంతరం సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడానికి వీలుగా పునర్వ్యవస్థీకరించబడిన పౌర సంబంధాలు, సమాచార శాఖలో కొత్తవిభాగాన్ని ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలోని ఆయాసంస్థలు, తమ చిరునామా, నియమావళి, సభ్యత్వం కార్యవర్గం, కార్యక్రమాలు మొదలైన విషయాల సమాచారాన్ని పౌర సంబంధ, సమాచారశాఖ కార్యదర్శి వారికి సమర్పించవలసి ఉంటుంది. ఈ విభాగం ఆఫీసర్ ఆఫ్ స్పెషల్ అధికారి శ్రీ అనుపేయాలని విజ్ఞప్తి

## పశ్చిమ జర్మనీ నుండి పదిలక్షల విటమిన్ బిళ్ళల రాసుక

న్యూఢిల్లీ, జూలై 10

పేదరికం, ఉత్తర ప్రదేశ్‌లోనూ, దేశంలో ఇతర అనావృష్టి ప్రాంతాలలోనూ ప్రజలకు పంచిపెట్టటానికి పది లక్షల విటమిన్ 'సి' బిళ్ళలను పశ్చిమ జర్మనీ రాసుకగా అందజేస్తున్నది.

ఈ సందర్భంలో లాంఛన ప్రాయంగా పీటలో కొన్నింటిని పశ్చిమ జర్మనీ రాయబారి శ్రీ డి. జాన్ విక్రమ్ అందజేశారు. భారత ప్రభుత్వం తరఫున డాక్టర్ చంద్రశేఖర్ పీటను స్వీకరించారు.

# చైనాతో వివాదంలో రష్యా మన వాదంతో ఏకీభవిస్తున్న సూచన

## సోవియట్ మ్యాపులలో సరిహద్దు చూపకుండా పదలిసట్టు లోక్‌సభలో చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 10 (యు.ఎన్.ఐ)

చైనా వాదనల ప్రకారం సరిహద్దులను తన పటాలలో చిత్రించకపోవడం వల్ల భారత-చైనా వివాదంలో సోవియట్ వైఖరి మనకు అనుకూలంగా మారుతున్నట్టు కనిపిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో చెప్పారు.

సోవియట్ యూనియన్ ఇటీవల ప్రచురించిన పటాలలో భారత-చైనా సరిహద్దు గుర్తింపుల గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

అసలు ఆసరిహద్దులు కనిపించకుండా సోవియట్ పటాలు ప్రచురించినదని శ్రీ విభూతిమిశ్రాకు విదేశాంగమంత్రి సమాధానమిచ్చారు.

సోవియట్ యూనియన్ మరో అడుగుముందుకువేసిఆసరిహద్దు ప్రాంతం భారత దేశానికి చెందినదేనని త్వరలో తన పటాలలో మోపగలదని ఆశిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

మన వైఖరికి అనుగుణంగాసరిహద్దు పటాలను చిత్రించాలని సోవియట్ అధికారులను ప్రభుత్వం అభ్యర్థించినదా అని శ్రీ తివారి ప్రశ్నించారు.

చైనాతో తనకు మన్యత్వం కలిగే రీతిలో సోవియట్ యూనియన్‌కు భారత-చైనా వివాదం సంగతి తెలుసునని శ్రీ చాగ్లాచెప్పారు మనదేశ పటాలను తప్పుగా చిత్రి[illegible]

మన వైఖరికి సరిహద్దులు సమ్మతం కలిగే రీతిలో చైనా మారుస్తుందా అని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. మన వైఖరికి సరిహద్దులు సమ్మతం కలిగే రీతిలో చైనా మారుస్తుందా అని శ్రీ హేమ్ బారువా ప్రశ్నించారు.

మన వైఖరికి సమంజసమైనదనే నమ్మకంతోటే రష్యా తన వైఖరి మార్చుకున్నదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ చాగ్లా చెప్పారు.

కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చిత్రిస్తూ అమెరికా పటం ప్రచురించిన విషయం తనకు తెలుసునని ఆ విషయాన్ని అమెరికా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళామని శ్రీ చాగ్లాచెప్పారు.

మనదేశ సరిహద్దులను సరియైనరీతిలో చిత్రించే పటాలు మనదేశంలో సరిహరా కావడానికి ప్రభుత్వం అనుమతించదని ఆయన చెప్పారు.

వాస్తవమైన సరిహద్దులనుచిత్రించని పటాలను మనదేశంలోని ప్రభుత్వ లేక ప్రైవేటురంగసంస్థలు ప్రచురించరాదనే శ్రీ మదోక్ అభిప్రాయంతో శ్రీ చాగ్లా ఏకీభవించారు. అటువంటి పటాలన్నీ మన దేశంలోనే ఒకసంస్థ సరఫరాచేసినదనే విషయం తనకు తెలియదని ఆయన చెప్పారు.

విదేశీ ప్రచురణలుకనక ఆ విధంగా ప్రచురిస్తే మన దౌత్య జ్ఞప్తులకు ఆ విషయాన్ని వాటి దృష్టికి తెస్తాయని ఆయన చెప్పారు.

ఇతర దేశాలు ప్రచురించే పటాలపై ఆధారపడి ఉండటంకంటె సరిహద్దు వివాద పరిష్కారానికి చైనాతోటి ముఖాముఖిగా చర్చలు జరపడం సముచితం కాదా అని అతివాదకమ్యూనిస్ట్ సభ్యుడు శ్రీ గణేశ్ ఘోష్ ప్రశ్నించారు.

అటువంటి పటాలను ప్రచురించకుండా చూడాలని శ్రీ చాగ్లా అన్నారు.







భారత ప్రభుత్వం

జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్, రీసర్చ్, పాండిచేరి-6.

అభ్యర్థుల వయస్సు, అర్హతలు, అనుభవం, సత్ప్రవర్తనల రూఢి పరచే సర్టిఫికేట్ కాపీలతో కిల్లగాతంపైన దరఖాస్తులు 29-7-67 వరకు అందునట్లుగా పై ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ కోరుచున్నారు.

1. ఒక ఫార్మసిస్ట్: జీతము రు 130-5-175-ఇబి-6-205-7-212 - ఇబి-7 240 విద్యాయోగ్యతలు: ఫార్మసీలో డిప్లమాతో మెట్రిక్యులేషన్. వయస్సు 18-25 సంవత్సరాలు.

2. ఒక లేబొరేటరీ టెక్నీషియన్: (మీడియా మేకర్) సెమీ స్కిల్డ్ తరగతులకు రిజర్వు చేయబడింది. జీతం: 110-3-131-4-143-ఇబి - 4-155 విద్యాయోగ్యతలు: (ముఖ్యమైనవి) మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత (కోరబడేది) మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్స్ ట్రేయినింగ్ కోర్సు ప్రాసయినపర్టిఫికేట్. వయస్సు 20-28 సంవత్సరాలు.

3. ఒక డార్కు రూమ్ అసిస్టెంట్; సెమ్ స్కిల్డు తరగతులకు రిజర్వు చేయబడింది. జీతం: 110-3-131-4-143ఇబి. 4-155. విద్యాయోగ్యతలు: (ముఖ్యమైనవి) మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత (కోరబడేది) మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్స్ ట్రేయినింగ్ కోర్సు ప్రాసయినపర్టిఫికేట్. వయస్సు 20-28 సంవత్సరాలు.

4. ఒక హౌస్‌కీపర్: జీతం: రు: 85-2-95- ఇబి-3-110.

విద్యాయోగ్యతలు (1) చదువు వచ్చి ఉండాలి (2) యోగ్యతా పత్రాల ఆధారంతో సివిల్ లేక మిలిటరీ ఆస్పత్రిలో ఒక సంవత్సరం లేక మూడు హాస్టల్, రెస్టారెంట్ లేక మెస్‌లో 3 సంవత్సరాల అనుభవం.

వయస్సు: 18-35 సంవత్సరాలు.

అవసరంగా కరువుభత్యం చెల్లించబడును. షెడ్యూల్డ్‌తరగతులు, కొండజాతుల అభ్యర్థులకు మాత్రం ఇంటర్ వ్యూకు ప్రయాణ ఖర్చులు చెల్లించబడును. సరువులు శాశ్వతమైనవి అయితే క్రమబద్ధీకరించవచ్చును. షెడ్యూల్డ్ తరగతులు కొండ జాతుల అభ్యర్థులు లభించని పక్షంలో రిజర్వు చేసిన ఖాళీలు రిజర్వు ఖాళీలుగా భావించబడును. ఉద్యోగంలోఉన్న వారు దరఖాస్తులను తమ తమ అధికారుల ద్వారా సంపాలి.

DAVP-550(29)IV/67


# మధ్యప్రాచ్య రాజకీయాలలో చమురు వహిస్తున్న పాత్ర

మాస్కో, జూలై 10

పశ్చిమాసియాలోని చమురు నిక్షేపాల నుంచి దానిని తీయడం మొదలు పెట్టి ఇప్పటికి సరిగా 60 సంవత్సరాలైంది. దానితో అక్కడ ఒక నూతన శకం ఆరంభమైంది. అత్యంత శక్తివంతమైన పాశ్చాత్యవాద గుత్త వ్యాపారుల దృష్టినది ఆకర్షించింది. పశ్చిమాసియాలో చమురు ఉత్పత్తి పెరిగినంత వేగంగా ప్రపంచంలోమరెక్కడా పెరగలేదు. 40 సంవత్సరాల క్రితం అక్కడ చమురు ఉత్పత్తి సాలుకు 50 లక్షల టన్నులు కూడా ఉండేదికాదు. నేడు 9 అరబ్ దేశాలు సాలుకు 48 కోట్ల టన్నుల చమురునుఉత్పత్తి చేస్తున్నాయి పెట్టుబడిదారీ ప్రపంచంలోని చమురు నిక్షేపాలలో 60 శాతంమధ్యప్రాచ్యం లోనే వున్నాయి. పశ్చిమ యూరోపిన లోనేవున్న చమురులో ముప్పాతికవంతు చమురు యీప్ర

# వాణిజ్యభూమి

## బొంబాయి మార్కెట్‌లో నూనెగింజల ధరలు తగ్గుదల

బొంబాయి, జూలై 10

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో ఇండియన్ ఎక్స్ వాటాల ధర నిలకడగా. తగ్గింది. ఇండియన్ ఇరన్ షేర్లకు కొనుగోలులో ఓవర్ ట్రాప్ జరుపుకోవాలు కలుగబోతున్న వని వదంతులే ఈ షేర్ల ధరలో తగ్గుదలకు కారణం. పైగా కలకత్తా స్టాక్ మార్కెట్‌తో పోటీ అమ్మకం కూడా జరగడంతూ దోహదమిచ్చింది. విదేశాలలో ప్రారంభమైన షేర్ల ధరలు కొన్ని ప్రముఖ కంపెనీల వాటాలలో పెరుగుదల చూపాయి. కాని చివరకు తగ్గిపోయాయి. ముగింపుధరలు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి.

స్టీల్స్‌లో కూడా అర్డినరీ వాటాలలో 107, 50-106-75వద్ద వ్యాపారం జరిగి చివరకు మార్పులేకుండా 107-00 వద్ద ముగిసింది. ఇండియన్ ఎక్స్ వాటాలధర తగ్గుస్థాయిలో 14-60వద్ద ప్రారంభమై 14-72 వరకు పెరిగి చివరకు 14-20 వద్ద తగ్గుదల ధోరణిలో ముగిసింది.

టెక్స్‌టైల్స్‌లో సెంచరీమిల్స్ 545-00 కి పెరిగి చివరకు 3-50 తగ్గుదలతో 540-00, ముగియగా స్టాండర్డ్ 415-00 వరకు పెరిగి ఆపైన తగ్గుదల చూపి చివరకు 3-50 పెరుగుదలతో 405-50 వద్ద ముగిసింది. కోహినూర్ 3-00 తగ్గి 184-00 వద్ద ముగియగా బొంబాయి డైయింగ్స్ 45-00 కి తగ్గింది.

మిశ్రమజాబితాలో ఇండియన్ టైర్ 1-50 పెరిగి 213-50 (అంతముందు 216-00 కు పెరిగి) వద్ద ముగిసింది. కాకాఇంజనీరింగ్ 196-75 గ్వాలియర్ రేయాన్స్ 25-50 కి ఇండియాస్టీల్ 14-52 కి, హిందుస్తాన్ మోటార్స్ 13-68 కి పెరగగా అశోక్ లేలాండ్ సిమెంట్స్ 125-00 కి, కోల్టాస్ 196-75 కి ముగిసాయి. కాకా కెమికల్ 18-52 వద్ద, కోలాయి పవర్ 42-00 వద్ద మార్పు లేకుండా ముగియగా ప్రీమియర్ ఆటో 65-00 కి, ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 195-00 కి తగ్గాయి.

ముగింపు ధరలు (జూలై 10)

స్టీల్స్:- కాకా అర్డినరీ 107-00 ఇండియన్ ఐరన్స్ 14-20.

టెక్‌స్టైల్స్:- బొంబాయి డైయింగ్స్ 45-00 సెంట్రల్ ఇండియా 40-00. సెంచరీ మిల్స్ 540-00. ఇండియా యునైటెడ్ అర్డినరీ 2-44. ఇండియా యునైటెడ్ వాయిదా 0-48. కోహినూర్ 184-00; స్టాండర్డ్ 408-50; స్వదేశీ 159-50.

మిశ్రమజాబితా: అసోసియేటెడ్ సిమెంట్స్ 125-00; బేలాపూర్ సుగర్ 10-00; బొంబాయి బర్మాట్రేడింగ్ 12-00; బొంబాయి పెట్రోల్ 1-38; ఇండియన్ కాఫర్ 1-52; నేషనల్ రేయాన్స్ 446-50; హిందూస్తాన్ మోటార్స్ 13-68; ప్రీమియర్ ఆటో 65-00; ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 195-00; సిండియా 14-52; కాకా కెమికల్ 18-52; కాకా లోకో మోటివ్ 196-75; వోల్టాస్ 196-75; ముకుంద్ ఐరన్ 11-60; ఫటాన్ 124-50 తాతామిల్స్ 30-00; ఎరిస్సా సిమెంట్స్ 9-44; శివరాజ్‌పూర్ 9-40; కాకా ఆయిల్స్ 54-50; వాల్‌చంద్‌నగర్ 96-00; విమ్‌కో 126-50.

## హైదరాబాదు స్టాక్ మార్కెట్

హైదరాబాదు, జూలై 10

హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో గత వారంలోని మందకొడి ధోరణితో ప్రారంభమైన ఈ వారం వ్యాపారంలో కొనసాగింది. ఏకంపెనీ వాటాలలోను కూడా ధరలు పెరిగినట్లు కనబడలేదు.

ముగింపు ధరలు

(జూలై 10)

అర్డినరీ వాటాల జాబితా:

టెక్‌స్టైల్స్: ఆజమ్‌జాహిమిల్స్ 40-00; కె.టి.ఆర్ మిల్స్ 50-00; ఎమ్.ఎస్.కె. 1-00; సిరిసిల్క్ 7-12; ఉస్మాన్‌షాహి 25-00; సూర్యలక్ష్మి 10-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00; వెస్టర్న్ టెక్‌స్టైల్స్ 100-00; తెలంగాణాస్పిన్నింగ్ 10-00 విజయా స్పిన్నింగ్ 10-00; ఆంధ్రా వాటన్ 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 25-00; సూపర్ స్పిన్నింగ్ 10-00.

సిమెంట్స్:- సిమెంట్ అండ్ పార్టన్ సూపర్ 10-50; [illegible] 6-37; [illegible] 8-10; [illegible] 9-12; [illegible] 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-25, ఆంధ్రాప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్‌సుగర్ 89-66.

కెమికల్స్:- అల్పిన్ మెటల్స్ 11-25; హెచ్‌ఇ ఇండియా 10-00, ఆంధ్రాఫౌండ్రి 10-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40; వజీర్ సుల్తాన్ 23-50; [illegible] ఇండస్ట్రీస్ 18-06; హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 6-76, [illegible] 42-00, [illegible]

వుటెక్స్ 122-00, బకింగ్‌హామ్స్ 96-00 కోయంబత్తూర్ కాటన్ 102-37, కోయంబత్తూర్ పవరిసీర్ 111-42, ధనలక్ష్మి 118-70, మెట్టూర్ 168-00 ప్రీమియర్ 111-00, కాజలక్ష్మి 48-07 వానప్ 135-98, వేంకటేశ్ 110-76.

సిమెంట్స్:-ఎరిస్సా 10-65.

కెమికల్స్:-ఫ్యాక్స్ 3-50, తిరువాన్కూర్ కెమికల్స్ 19-37.

ట్రాన్స్‌పోర్ట్:-స్టాండర్డ్ మోటార్స్ 10-00, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 178-00.

మిశ్రమజాబితా:-

బిన్ని 180-00. కార్బొరండమ్ 155-00 మద్రాసు రబ్బర్ 10-00, ప్యాకీస్ కన్వెక్షనర్ 2-15. కాస్టిండియా 117-50. ఇక్స్‌టూల్స్ 84-50, యునైటెడ్ జెవెక్స్ 10-12. వెస్టరన్ ఇండియా స్లయిపుడ్స్ 182-00.

## నూనెగింజల ధరలు

బొంబాయి జూలై 10

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో నేడు వేరుసెనగ రెడి, వేరుసెనగ నూనె రెడి ధరలు నిలకడగా తగ్గాయి. అమ్మకంకాక్కు ఎక్కువగా ఉండడంతో ఆముదాలు (వాయిదా) ధర కూడా తగ్గింది. రెడి ధరలు మార్కెట్‌లో ఇతరత్రా తగ్గుదలనే కనబడింది. మొత్తంమీద ఆముదాలలో 6 వేల క్యాండీల వ్యాపారం జరిగింది.

ఆముదాలు (సెప్టెంబరు) పోర్టుధర 141-87 గరిష్ట ధర 142-12 కనిష్ట ధర 141-00 ముగింపు ధర 141-25.

వేరుసెనగ రెడి ధర 100-00నుండి 97-50కి, వేరుసెనగనూనె రెడి ధర 42-80 నుండి 42-00కి తగ్గాయి.

| | |
|---|---|
| ఆవిసెలు రెడి | 98-00 |
| ఆవిసె నూనె రెడి | 41-75 |

## కలకత్తా స్టాక్ మార్కెట్

కలకత్తా, జూలై 10

కలకత్తా స్టాక్ మార్కెట్‌లో ఇండియన్ ఐరన్స్ వాటాలలో భారీఎత్తున అమ్మకాలు జరగడంతో వాటిధర తగ్గుదల ధోరణిలో సాగింది. ఇతర ఈస్టిండియా షేర్లధరలు కూడాతగ్గుదల చూపాయి. డివిడెండ్ల పంపకాలను స్థంభింపచేయాలనే ఆలోచనలు ఈ తగ్గుదల ధోరణికి దోహదమిచ్చాయి. మొత్తం మీద వ్యాపారం పరిమితంగా జరిగి ధోరణ నిశ్చలంగా ఉంది.

ఇండియన్ ఐరన్స్ వాటాల ధర హెచ్చు స్థాయిలో 14-68 వద్ద ప్రారంభమై 14-04కి తగ్గి క్రమేణా పెరిగి చివరకు 14-20 వద్ద ముగిసింది. టెక్‌స్టయిల్ మెమినకి 15-20 వద్ద గెస్ట్ కీన్ విలియమ్స్ 12-90 వద్ద నిలకడగా ఉన్నాయి. ఇండియన్ కాపర్స్ 2-41 నుండి 2-40కి బిర్లా జనపనార 22-20 నుండి 21-80కి, హౌరా జనపనార 10-75 నుండి 10-50కి, ఓరియంట్ పేపర్స్ 17-20 నుండి 17-10కి, హిందుస్తాన్ మోటార్స్ 13-72 నుండి 13-64కి, ఇండియన్ అల్యూమినియమ్స్ 20-30 నుండి 22-15కి, కేశోరామ్ ఇండస్ట్రీస్ 18-05 నుండి 17-80కి తగ్గాయి.

## బొంబాయి మార్కెట్

సోమవారం, 10_7_1967

| | |
|---|---|
| వెండి రెడి | 356-00 |
| లవంగాలు | 295-00 |
| మిరియాలు | 295-00 |
| పాదరసము | 7050-00 |
| పుదీన | 986-00 |
| కర్పూరం | 27-00 |
| కొబ్బరినూనె | 51-00 |
| నూనెగింజలు రెడీ | |
| వేరుసెనగ పెద్దది | 97-50 |
| నిజాం | 100-00 |
| కోరమాండల్ రెడి | 106-00 |
| వేరుసెనగ నూనె | 42-00 |
| ఆవిసె చిన్నవి | 98-00 |
| ఆవిసె పెద్దవి రెడి | 98-00 |
| ఆవిసెనూనె రెడి | 41-75 |
| ఆముదాలు (మద్రాస్) | 70-50 |
| ఆముదాలు పెద్దవి | 69-50 |

# సరిహద్దు రోడ్లనిర్మాణ కార్యక్రమంలో జాప్యం: లోక్ సభలో విమర్శ

న్యూఢిల్లీ, జులై 10 (పిటిఐ)

సరిహద్దు రోడ్ల నిర్మాణం విషయంలో పురోగతి కాబోటి సడలికలు ఉన్నదని నేడు లోక్ సభలో సభ్యులు విమర్శించారు. రాజస్థాన్‌కు సంబంధించినంతవరకు సరిహద్దురోడ్ల నిర్మాణంలో రాష్ట్రప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ శాఖ నిశిత విమర్శకు గురైనది.

సరిహద్దు రోడ్ల నిర్మాణ కార్యక్రమంకింద రాజస్థాన్‌లో 1695 మైళ్ల పొడవున రోడ్లు నిర్మించాలని లక్ష్యంకాగా రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖ ఇంతవరకు 285 మైళ్ల పొడవున రోడ్లు నిర్మించినదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ అంతకుముందుఒక ప్రశ్నకు సమాధానంగా తెలియ చేశారు.

అవినీతికి, అసమర్థతకు చిహ్నమైన పబ్లిక్ వర్క్స్ శాఖకు ఈ పనిని అప్పగించడమే ఫలితం ఇంత నిరాశా పూరితంగా ఉండడానికి ముఖ్యకారణమని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు. కీలకమైనట్టి ఇంత ముఖ్యమైన పనిని పబ్లిక్ వర్క్స్ శాఖకు ఎందుకు అప్పగించారని ఆయన ప్రశ్నించారు.

సరిహద్దు రోడ్ల నిర్మాణ కార్యక్రమం సంతృప్తికరంగా కొనసాగుతున్నదని మంత్రి లోగడ ప్రకటించి బుడ్డిపూర్వకంగా సభను తప్పుదోవ పట్టించారని శ్రీ జాలరాజ్ మథోర్ ఆరోపించగా, తాను అట్టి ప్రకటన చేయలేదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

సరిహద్దురోడ్ల నిర్మాణం బాధ్యతను సరిహద్దు రోడ్ల నిర్వాహణకు సంబంధించిన కేంద్ర సంస్థకు అప్పగించి పెట్టాలని ఆచార్య రంగా చేసిన సూచనను పరిశీలించగలమనిమంత్రిఅన్నారు.

## పండరీపురంలో ఆషాఢ జాతరకు ప్రత్యేక రైళ్లు

సికిందరాబాజూన్, జె 10

పండరీపురంలో ఈ నెల 13 నుండి 22 తేదీవరకు జరిగే ఆషాఢ జాతరను చూడటానికి వచ్చే అసంఖ్యాక యాత్రికుల సౌకర్యార్థం దక్షిణ మధ్యరైల్వే ప్రత్యేకమైన యేర్పాట్లు చేస్తున్నది. బ్రాడ్‌గేజ్, వేరోగేజ్ విభాగాలమీద గరిష్టసంఖ్యలో ప్రత్యేక రైళ్లనుతడపడానికి యేర్పాట్లు జరుగుతున్నారు. పండరీపురం, లాతూరు, బార్సిటౌన్ మీరజ్ స్టేషన్లలో అదనపు బుకింగ్ ఆఫీసులు ఏర్పాటుకు యాత్రికుల సౌకర్యానికిగాను యివి 24 గంటలు ఉంటాయి.

పండరీపురం స్టేషన్‌లో ఆ సౌకర్యాన్ని నివారించే టందుకుగాను ప్రముఖ స్టేషన్లనుండి పండరీపురం స్టేషనుకు రిటర్న్ టిక్కెట్ల అమ్మకం కూడా జరుగుతుంది.

## తేరళ పరిసితులపై గవర్నర్‌తో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, జూలై 10 (యు.ఎన్.ఐ)

కేరళగవర్నర్ శ్రీ వి. విశ్వనాథన్ నేడు సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని రాష్ట్ర ఆహారపరిస్థితి, శాంతిభద్రతలు,రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది. శ్రీ విశ్వనాథన్ కేరళరాష్ట్ర గవర్నర్ పదవిని స్వీకరించిన తర్వాత ప్రధానిని కలుసుకొనడం ఇదే మొదటి పర్యాయము.

# భావనగర్ విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

భావనగర్ జూలై 10 (పి.టి.ఐ)

నగరంలోని వివిధ ప్రాంతాలలో నేడు రాళ్ళు విసరటం, ప్రభుత్వ ఆస్తులను నష్టం కలిగిస్తూ, హింసాత్మక చర్యలకు పాల్పడిన మూకలను చెదరగొట్టడానికై పోలీసులుసుమారు 122 బాష్పవాయువు గోళాలను ప్రయోగించారు.

కొందరు ఇన్‌స్పెక్టర్‌లతోసహా సుమారు 25 మంది పోలీసులు, వారిని అనుసరించి కేంద్రాన్ని పోలీసులు చెలరేగుతున్నారు.

గాయపడినవారిలో ఎక్కువ మంది ఉద్యోగులు, మరొకరు ప్రభుత్వ ఉపాధి కలవారు కేంద్రంఉద్యోగి అల్లరిమూకలు ఈ కార్యాలయాల కిటికీల అద్దాలపై రాళ్లురువ్వి పగులగొట్టినప్పుడు వీరు గాయపడ్డారు.

ఈ అల్లర్లకు సంబంధంగా పోలీసులు నేటి సాయంకాలం వరకు నలుగురిని అరెస్టు చేశారు.

మామూలోటు. కార్ గేట్ ప్రాంతాలలో ఈ అల్లరి మూకలు సుమారు 15 టులిఫోన్ స్తంభాలను పీకివేశారు.

కాథియావార్ విశ్వవిద్యాలయం కేంద్ర కార్యాలయాన్ని భావనగర్‌లో నిలకొల్పాలని కోరుతూ సమ్మెలు సాగిస్తున్న విద్యార్థులు నేటి మధ్యాహ్నం ఊరేగింపు జరిపినప్పుడు ఈ అల్లరి ప్రారంభమైంది. ఈ ఊరేగింపు కార్ గేట్ ప్రాంతం చేరుకొన్నప్పుడు ఊరేగింపులోని కొందరు పోలీసులపై రాళ్ళు దువ్వడం ప్రారంభించినట్టు తెలుస్తున్నది. ఇద్దరు విద్యార్థినులతో సహా కొందరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వారిని వెంటనే వదలి పెట్టారు.

ఈ అల్లర్లు కారణంగా నగరంలోని బ్యాంకులు, దుకాణాలన్నీ మూసి మూసివేశారు.

నేటి ఉదయం లోక్ సేవక్ సంఘ కార్యకర్తలు ఏడుగురు 24 గంటల లాంఛన ప్రాయమైన నిరశన దీక్షను ప్రారంభించారు. విశ్వవిద్యాలయం సమస్యపై నీరుకాంగ్రెస్‌ను పదలి పెట్టి ఇటీవలనే ఈ పార్టీని ఏర్పరచారు.

అంతేకాకుండా నిరశన దీక్షలు జరపాలన్న కార్యక్రమంలో భాగంగా సుమారు 50 మంది కళాశాల విద్యార్థులు కూడా నేడు 24 గంటల దీక్ష ప్రారంభించారు.

## బి. ఇ. పరీక్షా ఫలితాలు

Following is the Provisional List of successful candidates in the B.E. III/V (Civil, Mining & Tele-Com.) examinations of Osmania University, held in April-May last:

### B.E. III/V (Civil)

Following have passed: 1476 79 81 82 87 88 95.
1503 06 12 15 18 25 58 60 65 66 68 70 73 74 79 80 89 91 92 93 96 97 98 99.
1604 05 07 08 09 11 12 14 16 17 18 and 19.

Following have completed the examination: 1536 40 43 44 45 46 47 48 49 50 51 52 53.
1630 31 32 33 and 34.

Following candidates have failed in one or two subjects as mentioned against their roll numbers:

1466 — Bld. Const.; 80 — Hydraulics (Pr.); 91 — St. of Mat. (Th.) and Elec. Mech. Tech.; 97 — Hydraulics (Th.): 98 — Physics; 99 — Maths. VI.

1500 — Bld. Const.; 02 — Maths. VI and Struct. Engg. 04 — Physics; 24 — Maths. VI; 28 — Bld. Const. and Physics; 33 — Phy. & Elec. Mech. Tech.; 34 — Physics; 35 — Maths. VI & Physics; 37 — St. of Mat. (Th.); 39 — Physics; 41 — Maths. VI & Hydraulics (Th.); 42 — Elec. & Mech. Tech. 59 — Physics; 61 — Phy. and Surveying (Th.); 62 — Phy. and Struct. Engg.; Physics; 67 — Maths. VI; 71 — St. of Mat. (Pr.); 76 — St. of Mat. (Pr.); 77 Bld. Const. & Struct. Engg.; 81 — St. of Mat. (Pr.) and Struct. Engg.; 82 — Bld. Const. and Elec. and Mech. Technology; 83 — St. of Mat. (Pr.); 84 — Phy. & St. of Mat. (Pr.); 85 — Physics; 86 — Hydraulics (Th.) and Struct. Engg.; 87 — Struct. Engg. & Surveying (Th.); 95 — Surveying (Th.);

1601 St. of Mat. (Th.); 02 — Surveying (Th.); 03 — Bld. Const.; 06 — St. of Mat. (Th.); 13 — Physics; 15 — Surveying (Th.); 21 — Bld. Const.; 27 — Bld. Const. & Physics; 29 — Hydraulics (Th.) and Struct. Engg.

### B.E. III/V (Mining)

2054 56 and 57 have passed.
2061 and 63 have completed the examination.
Following candidates have failed in one or two subjects as mentioned against their roll number:
2055 — Mech. Drawing. and 59 — Mathematics.

### B.E. III/V (Tele-com.)

Following have passed: 2066 67 68 71 72 73 74 82 83 84 and 85.

Following candidates have failed in one or two subjects as mentioned against their roll numbers:

2070 — Electronic Engg. (Th.); 78 — App. Thermodynamics; 79 — Mathematics V & VI; 80 — Physics & App. Thermodynamics; 81 — Physics & Electronic Engg. and 86 — Physics.

## దక్షిణాప్రాంత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమావేశం

సగరంలో శుక్రవారంనాడు మొరార్జీ ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూలై 10 (పిటిఐ)

దక్షిణభారత ప్రాంతీయ వాణిజ్య పరిశ్రమల మండలుల సమావేశానికి శుక్రవారంనాడు ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది. దీనిలో గోవాతోసహా దక్షిణ భారత ప్రాంతంలోని మొత్తం 20 మండలుల ప్రతినిధులు పాల్గొంటారు అని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీజి.లక్ష్మీనరసు నేడిక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఆర్థిక విధానాలు, ధరలు ఆహారం, వ్యవహారాభివృద్ధి, ఎగుమతి దిగుమతుల సమస్యలు, విద్యుచ్ఛక్తి అభివృద్ధి కమ్యూనికేషన్లు, రవాణా, పౌరాయణం మొదలయిన విషయాలను సంబంధించిన సమస్యలు ఈ సమావేశంలో చర్చకు వస్తాయి.

ఈ సమావేశంలో పాల్గొనడానికి పలువురు పార్లమెంటు సభ్యులేకాక, కేంద్రమంత్రులు డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ కె.ఎల్.రావుకూడా అంగీకరించారని శ్రీలక్ష్మీనరసు చెప్పారు.

## హనుమాన్ పేట్ హైస్కూలు విద్యార్థి సంఘ ఎన్నికలు

హైదరాబాద్, జూలై 10

శ్రీ సి. సత్యనారాయణరావు (స్కూళ్ల ఇన్‌స్పెక్టర్) శ్రీ వేణుగోపాలాచారి(ప్రధానోపాధ్యాయుడు) ఆధ్వర్యమున పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలుజరిగినవి. ఈక్రిందివారుఎన్నికైనారు. ఉపాధ్యక్షుడు జి. మాధవరెడ్డి, కార్యదర్శి. టి. విశ్వనాథము సహాయ కార్యదర్శి యం. నూరిక్కర్ ప్రముఖ [illegible]

## పోచంపాడు ప్రాజెక్టు ముంపుప్రాంతం ప్రజల పునరావాసానికి చర్యలు

శాసనమండలిలో ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, జూలై 10

పోచంపాడు ప్రాజెక్టు క్రిందఉత్తరం 82 గ్రామాలు మునిగిపోతాయని, ఈ ముంపువల్ల నష్టపడిన గ్రామస్థులకు పునరావాసానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసన మండలిలో ప్రకటించారు.

కెవెన్యూబోర్డుతో సంప్రదించి, ఈ గ్రామస్థుల పునరావాసానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని శ్రీ వై.వి. కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

## ఫిలిమ్ కాలనీ

హైదరాబాద్ నగరం సమీపంలో హాలీవుడ్ వంటి ఫిలిమ్ పట్టణం నెలకొల్పే యోచన ప్రభుత్వానికి లేదని, అయితే నగర చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఫిలిము నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు గైకొంటున్నదనీ,స్టూడియోల నిర్మాణానికి కొంతస్థలాన్ని కేటాయిస్తున్నది. కాబట్టి ఈ పరిశ్రమపై ఆధారపడుతున్నవారంతా ఒక చోట సమీకరింపబడడం సంభవం కాబట్టి అక్కడే ఒక కాలనీ అవతరించవచ్చని రాష్ట్ర సమాచారశాఖామంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

## ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుని విచారం

న్యూఢిల్లీ, జూలై 10 (పి.టి.ఐ)

శ్రీ సి. కె. భట్టాచార్య ప్రసంగాన్ని తప్పుగా ప్రచురించినందుకు విచారాన్ని ప్రకటిస్తూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు లేఖ వ్రాసారని స్పీకర్ నేడు లోక్ సభలో తెలిపారు.

సభ్యుడిటర్లు పొరపాటు వల్ల శ్రీ జాంగే అన్నమాటలు శ్రీ భట్టాచార్య అన్నట్టుగా ప్రచురించారని ఆలేఖలో తెలిపారు.

సంపాదకుడు నిశ్చయానికి, స్పీకర్‌కు కూడా క్షమాపణలు చెప్పుకున్నారు.

యు. ఎన్. ఐ. సంపాదకుడు తన లేఖలో తాము తప్పేమీ చేయలేదని తెలిపారని కూడా స్పీకర్ చెప్పారు.

## దక్షిణాదిన చక్కెర పరిశోధనా సంస్థ స్థాపనకు సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 10 (పి.టి.ఐ)

దక్షిణాది ప్రాంతంలో చక్కెర పరిశోధనా కేంద్రాన్ని ఒక దానిని ఏర్పాటు చేయాలని దక్షిణాది చక్కెర పరిశ్రమ సమస్యలపై పరిశీలన జరపడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సు చేసింది.

ఈ కమిటీ నివేదిక నిన్న ప్రభుత్వానికి అందినది. లోక్ సభ మాజీసభ్యుడు శ్రీ పి. ఆర్. రామకృష్ణన్ ఈ కమిటీ అధ్యక్షుడు.

## ఫాతిమా జిన్నా అంత్యక్రియలు

ప్రజలపై బాష్పవాయు ప్రయోగం

కరాచి, జూలై 10 (రాయిటర్)

జిన్నా సోదరి ఫాతిమా అంత్యక్రియలు చూడటానికి వచ్చిన ప్రజలపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించగా వారు కోపోద్రిక్తులై ఒక పెట్రోల్ పంపును, ఒక డబుల్ డెకర్ బసుతగుల పెట్టారు.

## నిజాం చక్కెర ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాద్ జూలై 10

శక్కర్‌నగరులోని, నిజాంసుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్‌యూనియన్ సర్వసభ్య సమావేశము మంగళవారము నాడు శ్రీ జి. రాజారాం (శాసన సభ్యులు) అధ్యక్షతన జరిగింది. క్రింది నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు:- శ్రీ జి. రాజారాం. శాసన సభ్యులు, ఉపాధ్యక్షులు:- శ్రీ యమ్. శ్రీనివాసరావు, శాసనసభ్యులు శ్రీ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ వి.ఆర్. రెడ్డి సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు సయ్యద్ మహమూద్; లింగరాజ్, సయ్యద్ సర్ఫరాజ్ అలి, కోశాధికారి: శ్రీ టి.శివశంకరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ అబ్దుల్ షుకూరు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీయుతులు యస్.జి. మిశ్రా, సుహమ్మద్ రఫియుద్దీన్; సయ్యద్ అహమద్; టి. రాయ్‌జాన్, ఎ.జి. టర్క్ పబ్లిసిటీ కార్యదర్శులు: శ్రీ సుల్తాన్‌హుసేన్, ఆఫీస్ కార్యదర్శి: శ్రీ యమ్.యమ్. ఖాన్.


## నేషనల్ కార్బన్ కంపెని

యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్

డివిజన్

జనరల్ ప్రొడక్షన్ వర్కర్ల పదవులకు దరఖాస్తులు కోరుచున్నారు. దరఖాస్తుదారు కనీసం అరు నుండి ఎనిమిది సంవత్సరాలు స్కూలో చదివి ముఖ్యంగా ప్రముఖ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థలో ప్యాకింగ్ ఇండస్ట్రీ లేక అసెంబ్లీ ఆపరేషన్లలో రెండు నుండి మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. ఇంగ్లీషు భాషాజ్ఞానం అతనకు యోగ్యతగా పరిగణించబడును. వయస్సు 21 మరియు 25 సంవత్సరాల మధ్య ఉండాలి. పైన పేర్కొన్న యోగ్యతలు కలిగియున్నవారు వెంటనే తమ దరఖాస్తులు వర్క్స్ మేనేజర్, నేషనల్ కార్బన్ కంపెని, యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్, డివిజన్ ఇండస్ట్రియల్ ఏరియా మౌలాలీ హైదరాబాద్-17కు పంపవలెను.

కవర్లపైన "జనరల్ ప్రొడక్షన్ వర్కర్" అని పేర్కొనాలి.



## ప్రకటన

వజీర్ సుల్తాన్ టొబాకో కంపెని వర్కర్స్ యూనియన్ జరుపుచున్న చర్యల వల్ల, హైద్రాబాద్, అజమాబాద్‌లోవున్న కంపెనీకి చెందిన ఫ్యాక్టరీ మరియు కార్యాలయాన్ని 10_7_1967 నుండి మూసివేయుచున్నారని తెల్పుటకు వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ మేనేజిమెంటు వారు విచారించుచున్నారు.

1967 మే నెల నుంచి యూనియన్ కార్యవర్గ సభ్యుల బాధ్యతారహితమైన సలహాల వల్ల ఫ్యాక్టరీ పనివారలు భయపెట్టుచున్నందువల్ల "మందకొడిగా" పని చేయుట మొదలగు అనేక నిర్బంధపు చర్యలు జరుపుచున్న ఫలితంగా ఆ రోజు నుండి ఉత్పత్తి తగ్గిపోయింది ఈ విధమైన నష్టం కొద్ది రోజుల నుండి అత్యధికమైనందున కంపెనీకి అనేకంగా నష్టం కలుగుచున్నది.

అట్టి పనివారలు ప్రస్తుతం గుర్తింపబడని యూనియన్‌కు చెందిన వారు వీరు అనేక విధములైన ప్రదర్శనలు, అభ్యంతరకరమైన నినాదాలు, చప్పట్లు కొట్టుట, పనివారలను మేనేజిమెంటుపై తిరుగుబాటు చేయించుట. ఫ్యాక్టరీ ఆవరణ నుండి మేనేజిమెంటు సభ్యుల ప్రతిమల మోసుకొనిపోవుట, కంపెనీ ఆస్తికి నష్టం కల్గించుట, దౌర్జన్యంగా విధేయతగా పనిచేయు పనివారల భయపెట్టుట మొదలగు చర్యలు జరుపుచున్నారు. ఈ చర్యల వల్ల కొన్ని శాఖల్లోని పనివారలు భయపడి పనికి కూడా రావటం మానివేశారు.

ఈ సందర్భంలో మేనేజిమెంటువారు కల్పించుకొని, క్రమశిక్షణ నెలకొల్పి, మామూలు ఉత్పత్తి కొనసాగించుటకు పనివారలను అనేక విధాలుగా యూనియన్‌తో కలిపి సంప్రదింపులు జరిపి న్యాయ సమ్మతమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పనివారలు దౌర్జన్య చర్యలు జరుపుట మానలేదు. ఈ స్తబ్ధతవల్ల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయి ఫ్యాక్టరీ నడిపించుట అత్యంత కష్టసాధ్యమైనది.

ఈ పరిస్థితిలో వజీర్ సుల్తాన్ టొబాకో కంపెని వర్కర్ల యూనియన్ గుర్తింపును రద్దు పరచటం కంటె మేనేజిమెంటుకు మరో మార్గంలేదు అయితే యీ అవకాశాన్ని తీసుకొని మామూలు పనివారలందరికి తెలివినదేమనగా న్యాయ సమ్మతంగాని ప్రదర్శనలు జరిపి విధేయతతో పనిచేసే పనివారలపై దౌర్జన్య చర్యలు జరుపకుండా సక్రమ మార్గంలో క్రమశిక్షణ ననుసరించి మామూలు ఉత్పత్తి కొనసాగించే యెడల మేనేజిమెంటు లాకౌట్ విరమించుకోగలదు.

*ఈ సందర్భంలో కొనుగోలుదార్లకు, వ్యాపారస్తులకు జరిగే అసౌకర్యానికి మేనేజిమెంటువారు క్షమాపణ తెల్పుకొనుచున్నారు.*

29వ సంయుక్త వారం

రహత్ మహల్
యుసీ.రాబాద్, హైద్రాబాద్
శీష్ మహల్
అమీర్ పేట్, హైద్రాబాద్
రోజు 2 ఆటలు: 6.00, 9.30
ఎస్.ఎస్.ఎ.పి. రిలీజ్
(LINK)

నేటి రాత్రి
అంజలి పిక్చర్స్
సువర్ణ సుందరి
(కొత్త ప్రింటు)
వాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి
అంజలి-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2.00, 6.00, 9.30
(TRUPIX)

అత్యంత సాహస కృత్యాలు జరిపే హంతక వనితల చూచుటకు ముందుగా సీట్లు బుక్ చేసుకొనుటకు వయోజనులు త్వరపడండి!

సెక్స్ హంతకవనితలు
సెన్సేషనల్
BLACK TIGHT KILLERS IN PANIC IN TOKYO
WIDESCOPE — WIDEST COLOUR
వయోజనులకు మాత్రమే
14-7-67 మధ్యాహ్నం 12.30కు ప్రారంభం
ప్యాలెస్-హైద్రాబాద్
శాంతి (ఎయిర్ కండిషన్) ఉమా
మద్రాస్
ప్యాలెస్ లో రోజూ మధ్యాహ్నం గంటలు 12-00 నుండి 1-00 వరకు. ఉన్నత తరగతులకు అడ్వాన్స్ బుకింగ్
జూలై 14 శుక్రవారం నుండి 16 ఆదివారం వరకు
రోజూ 4 ఆటలు:
12.30, 3.30, 6.30, 9.30
(LINK)

అంజలి
జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74315
రోజూ ఉదయం 10.30 ఆట
కాలాంతకుడు
రేట్లు: 0.50, 1.00, 1.40, 1.80


## 24 పరగణాల జిల్లాలో భూస్వాముల భూముల పంపిణీకి ఉద్యమం

కలకత్తా, జూలై 10 (పి.టి.ఐ.)

సాగుకు లాయక్కైన భూములను స్వాధీనపరుచుకొని, భూవసతిలేని వ్యవసాయదారులకు పంపిణీ చేసే కొత్త తరహా రైతు ఉద్యమం ఇక్కడికి ఏడు మైళ్ళ దూరంలోని 24 పరగణాల జిల్లా గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభమైనది.

పోలీసుశాఖ మందిగువవివరాలు తెలిశాయి. అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఇద్దరు శాసన సభ్యులు నాయకత్వాన సుమారు 50 మంది తిష్టులా పోలీసు స్టేషన్ క్రింద ఉన్న ఆనందపూర్, హరిసేన్‌పూర్, బదుర్దా గ్రామాలలో సుమారు 100 కీఘాల భూమిని, భూస్వాములు లేని సమయంలో స్వాధీనం చేసుకొన్నారు. ఆ భూములను వారు దున్నివేసి తమ పార్టీ పతాకాలను ప్రతిష్ఠించారు. భూవసతి లేని 110 మంది వ్యవసాయదారులకు ఆ భూమిని పంచటానికై కార్యక్రమాన్ని వారు రూపొందించారు.

ఫిర్యాదు అంది, పోలీసులు అక్కడికి చేరేసరికే భూమి దున్నడం, పంపిణీ చేయడం కార్యక్రమం పూర్తయిపోయినది.

## సూయెజ్ తీరానికి ఇజ్రాయెల్ అదనపు బలాల తరలింపు

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధికారుల ఆందోళన

కైరో జూలై 10 [పి.టి.ఐ]

ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయిల్ సైన్యాలకు ఇటీవల రెండుసార్లు ఘర్షణలు జరిగిన ప్రాంతంలో తూర్పు కాంటారాలోకి ఇజ్రాయిల్ భారీయెత్తున సైనిక దళాలను తరలిస్తున్నట్టు యు.ఎ.ఆర్ అధికారులు నిన్న ప్రకటించారని [పి. టి. ఐ] ప్రత్యేక విలేఖరి డబ్ల్యు. లాజరస్ తెలుపుతున్నారు. గత ఇరవై నాలుగుగంటలలో ఈప్రాంతంలోకి ఇజ్రాయెల్ ఒక బ్రిగేడ్ సైన్యాన్ని తరలించి ఉంటుందని అరబ్ అధికారులు అంటున్నారు.

సూయెజ్ కాలువనుదాటి పోర్ట్ సయ్యద్ నుండి మొదలుకొని ఎర్ర సముద్రంలోని పోర్ట్ సూయెజ్ వరకు సూయెజ్ కాలువను ముట్టడించాలని ఇజ్రాయెల్ పథకం వేసుకున్నట్టునదని అరబ్బులు ఆందోళన పడుతున్నారు.

# నిరుద్యోగాన్ని పెంచే చర్యలకు పూనుకోవద్దని రాఘవాచారి సలహా

### శాసనమండలిలో బడ్జెట్ పై సాధారణ చర్చ ప్రారంభం

హైదరాబాద్, జూలై 10

నిరుద్యోగులైన యువకులలో నిరుత్సాహాన్నీ, నైరాశ్యాన్నీ వ్యాపింపజేసే చర్యలకు పూనుకోవరాదనిశాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. వి. రాఘవాచారి నేడు "పాలక వర్గాన్ని" హెచ్చరించారు.

ఏటేటా విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసం పూర్తిచేసుకొని వేలాది మంది యువకులు జీవిత ప్రాంగణంలో అడుగు పెడుతున్నారనీ, విద్యావంతులైన ఈ యువకులలో క్రమంగానైతిక విలువలు పతనమై పోతున్నాయనీ, వ్యయకార్పణం పేరిట అభివృద్ధి కార్యక్రమాలలో పెడుతున్న కోత, ఉద్యోగుల తొలగింపువల్ల పరిస్థితి మరింత అధ్వాన్నమై పోతున్నదని ఆయన అన్నారు.

అవినీతి, లంచగొండితనం, విచ్చలవిడిగా వ్యాపించి పరిపాలనా వ్యవస్థను అమూలాగ్రం కలుషితంచేస్తున్నదనీ, పాలకులు తాము ఆదర్శవంతమైన జీవితం గడుపుతూ ఇతరులకు ఈ విషయంలో ఒరవడి పెట్టాలనీ, పరిపాలనా వ్యవస్థలో అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలని శ్రీ వి. వి. రాఘవాచారి అన్నారు.

శాసనమండలిలో బడ్జెట్ పై సాధారణ చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పురుషోత్తమ రాఘవాచారి పై విధంగా అన్నారు.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా అభివృద్ధికి చర్యలు గైకొనాలని పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి ఇతోధిక నిధులు సమకూర్చాలని ఆయన విజ్ఞప్తిచేసారు. ఆర్థికంగా క్లిష్టపరిస్థితినెదుర్కొంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వార్షిక గ్రాంట్లు మొత్తం పెంచి ఆదుకొనవలెనని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ యన్. సోమయాజులు ప్రసంగిస్తూ రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పుతున్న పరిశ్రమలు. ఫ్యాక్టరీలలో ముఖ్యంగా ప్రభుత్వ రంగం పరిశ్రమలలో వివిధ ఉద్యోగాలలో రాష్ట్రేతరులనే ఎక్కువగా నియమిస్తున్నారని చెప్పారు.

విశాఖపట్టణంలో రేపన్ మావుల ద్వారా సరఫరా చేస్తున్న ఓయ్యంలో నూటికి పలభై శాతం రాళ్ళు, నూకలు ఉంటున్నాయని ఆయన చెప్పారు.

ఆ తరువాత కౌన్సిల్ సమావేశం రేపటికి వాయిదా పడినది.

## సికిందరాబాద్ గీతా ప్రచారసమితి ఎన్నికలు

సికిందరాబాద్, జూలై 10

శ్రీ గీతాప్రచార సమితి ద్వితీయ సర్వసభ్య సమావేశం శ్రీ బెల్లికుమారస్వామి అధ్యక్షతన ఇటీవల శ్రీ బూర్గుల మహాదేవ్ హాలునందు జరిగినది. ఈ క్రింది కార్యవర్గం సభ్యులు ఎన్నుకోబడ్డారు.

శ్రీ జూలూరి వీరశలింగంగుప్త అధ్యక్షులు, శ్రీ కె. పుల్లయ్య, శ్రీ అన్నాతి శంకరయ్య, ఉపాధ్యక్షులు, శ్రీ గరిపెల్లి నరసింహులు కార్యదర్శి, శ్రీ జక్కాని సూర్యనారాయణ, రాచకొండ నారాయణ, సహాయకార్యదర్శులు, కొండా శివయ్య కోశాధికారి. ఇంకా 21 మంది కార్యనిర్వాహక సభ్యులు ఎన్నికైనారు. కార్యదర్శి అభినందనలతో సమావేశం ముగింపబడినది.

## 'ఇజ్రాయిల్ సేనల ఉపసంహరణకు సమితి ఆదేశించక తప్పదు'

కొసిగిన్ విశ్వాసం

మాస్కో, జూలై 10

ప్రపంచపరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినదని ఫ్రెంచి రేడియో టెలివిజన్ సంస్థ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో సోవియట్ ప్రధాని కొసిగిన్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి ద్వారానే ఆ ప్రమాదాన్ని నివారించడం సాధ్యమౌతుందితప్ప అమెరికాతో ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకొనడం ద్వారా మాత్రం కాదనేదే సోవియట్ యూనియన్ విశ్వాసమని ఆయన చెప్పారు.

ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయల్ తనసేనలను ఉపసంహరించుకొనవలసినదిగా "నేడు లేకుంటే రేపైనా" సమితి జనరల్ అసెంబ్లీ ఆదేశిస్తుందని ఆయన చెప్పారు. ఉపసంహరణ కార్యక్రమాన్ని నిర్వర్తించవలసిన బాధ్యత భద్రతామండలిదేనని కూడా ఆయన అన్నారు.

ఇక వియత్నామ్ సమస్యను తీసుకుంటే అమెరికా సేనలు ఉపసంహరణ ఒక్కటే పరిష్కార మార్గమనేది స్పష్టమైనదని ఆయన చెప్పారు.

## దొంగనిలువలను వెలికి తీయడానికి మితవాదుల ఉద్యమం

న్యూఢిల్లీ, జూలై 10 (యుఎస్ఐ)

మిగులు రాష్ట్రాలలోనూ, తరుగు రాష్ట్రాలలోనూ ఆహార ధాన్యాల దొంగ నిలువలను వెలికి తీయడానికై సువ్యవస్థితమైన ఉద్యమాన్ని ప్రారంభించాలని అఖిల భారత మితవాద కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

పంపిణీ వ్యవస్థను బాగుపరచినట్టయితే ప్రతివారికీ తగినంత ఆహారం అభిస్తుందని, ప్రస్తుతం సమాజంలోని బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని ఈ పార్టీ నాయకత్వం భావిస్తున్నది.

# చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలో లాకౌట్

హైదరాబాద్, జూలై 10 (యుఎస్ఐ)

వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీవారు ఆసియాలోకెల్లా పెద్దదైన తమ చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీలో లాకౌట్ ప్రకటించారు. ఈ లాకౌట్ వల్ల 2500 మంది పనివారు ఖాళీగాఉండిపోవలసిన పరిస్థితి ఏర్పడినది.

మే నెలారంభంలో ప్రారంభమైన కార్మికుల ఉద్యమం ఫలితంగా ఉత్పత్తి దెబ్బతిన్నందున ఈ లాకౌట్ ప్రకటించినట్టు కంపెనీవారు తెలుపుతున్నారు.

గత కొన్ని రోజులలో కొంతమంది పని వారు ఇతర కార్మికులను బెదరించి లొంగదీస్తున్నారని యాజమాన్యవర్గం వారు చెప్పారు. కొందరు కార్మికుల మీద దాడులు జరిపారని, అధికారుల బొమ్మలు దహనం చేశారని, ఫ్యాక్టరీ ఆస్తులకు నష్టం కలిగించారని కూడా చెప్పారు.

కార్మికుల సమస్యలెన్నో యాజమాన్యం పరిశీలనలో ఉండగా ఏదోఒక సాకు వెలికి ఈ లాకౌట్ ప్రకటించారని లాకౌట్ చట్ట విరుద్ధమని కార్మిక సంఘ నాయకుడు శ్రీ రాఘవాచారి ప్రకటించారు.

ఈ వ్యవహారంపై రాజీసాధనకు కార్మిక కమిషనర్ ఇప్పుడు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

## సక్సల్ బారీ

(1వ పేజీ తరువాయి)

మనోహర్ లోహియాతోకలసి త్వరలో నక్సల్ బారీ సందర్శించనున్నారు.

డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ వంటి "గట్టిమనిషి" నక్సల్ బారి సందర్శించాలని నేడు లోక్ సభలో శ్రీ విఠుతి మిశ్రా ఒక ప్రతిపాదన చేసారు.

డాక్టర్లు ఉభయులు (అనగాడాక్టర్ రామ్ సుభాగ్ సింగ్, డాక్టర్ లోహియా) కలసి నక్సల్ బారి సందర్శించడం చరిత్రాత్మకమైన విషయం కాగలదని శ్రీ నాథ్ పాయ్ అన్నారు.

తనకు తీరిక దొరికినపుడల్లా నక్సల్ బారి సందర్శించగలనని, డాక్టర్ లోహియా కూడా వస్తానంటే ఇంకా సంతోషమైన విషయమని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ అన్నారు.

డాక్టర్ లోహియా తోడ్పడేటట్టు కాని మాట్లాడుమా. మంత్రులతోకలసి వెళ్ళడం ప్రమాదకరమైనప్పటికీ, డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్‌తో కలసి వెళ్ళడానికి సంతోషిస్తానని, ఆయనతో కూడా ఉన్నట్టయితే తనకు ప్రమాదమూ ఉండదని అన్నారు. వారం రోజులలోగా నక్సల్ బారి పర్యటనకు తేదీలను నిర్ణయిస్తే ఆయనతో కలసి వెళ్ళడానికి సిద్ధమేనని డాక్టర్ లోహియా చెప్పారు.

### మంత్రివర్గ ఉపసంఘం చర్చ

ఆంతరంగిక వ్యవహారాలను పరిశీలించే కేంద్రమంత్రివర్గ ఉపసంఘం నేడు సమావేశమై, నక్సల్ బారి పరిస్థితిపై చర్చ జరిపినది.

భూటాన్, సిక్కిమ్‌లకు సమీపంలో చైనీస్ సైన్యాలు కేంద్రీకరించబడి ఉన్నట్టు తెలియచేస్తున్న వార్తా చర్చలలో ప్రస్తావనకు వచ్చినది.

ఆ మండలంలో చైనీస్ సేనల రాకపోకలగురించి మాస్కో రేడియో ప్రసారం చేస్తున్న సమాచారం కాక, ప్రభుత్వం వద్ద వేరే సమాచారం ఉన్నదని భావిస్తున్నారు.

—:(*):—

## పి. ఎస్. పి నాయకుడు బరూచా కాలధర్మం

బొంబాయి జూలై 10 (యు.ఎస్.ఐ)

ప్రజాసోషలిస్ట్ పార్టీ నాయకుడు మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. బరూచా 59 వ ఏట నిన్న మధ్యాహ్నము ఇక్కడ పారీజనరల్ ఆస్పత్రిలో మరణించారు.

Printed by K. R. Parrabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

## ఆకాశవాణి

బుధవారం
12-7-1967

### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
[39.42 మీ 3955 (కిలోసై)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]

[49.02 మీ (6.20 కిలోసై)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు]

[2.02 మీ (7.40 కిలోసై)
మ॥ 1.30 నుండి 2.30 వరకు]

[62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు]

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, 6-10భక్తి రంజని 6-40 ఆంగ్లములోవార్తలు 6-45సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 పాఠాల సావిత్రీదేవి గాత్రం 7-45 సుగంసంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30జమాలుద్దిన్ భారతీయా సితార్ 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

11-45 ఉన్నతపాఠశాలలకు12-05 ప్రసార సమాప్తి.

మ॥12-30కార్మికులకార్యక్రమము విజయవాడ నుండి రిలే) 1-00మహిళా సమాజం 1-30 ఆంగ్లములోవార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలితసంగీతం కోకిల శాంత 5-30 పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ నగరాలు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 6-30 వ్యవసాయికవిషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 భారత దర్పణం 7-35 చిత్రసీమ 7-45 తోరోకత్మనిరతి 7-55 విరామ సంగీతం 8-00 నాటిక (మద్రాసు నుండి రిలే) 8-30 క్షేత్రజ్ఞ పదములు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-40 పాఠాల సావిత్రీదేవి గాత్రం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన జనరంజన ప్రసార సమాప్తి.

### కడప

333.3 మి (900 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు
శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

### విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

### హైదరాబాద్-బి

283 మీ (1060. కిలోసై)
మ॥2-00చిత్రవధ్ సే 2-10ఉర్దూలో వార్తలు 2-20 సుగం సంగీత్ 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 సుగం సంగీత్ 3-00 ప్రసార సమాప్తి.

8-00 కన్నడకార్యక్రమము 8-15 మరాటీ శ్రోతలకు 8-30 వి. ఆర్. భేడ్‌కర్: భయాల్ 9-00 ఫుజల్ 9-15ఉర్దూలోవార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 జనగణమన ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ॥ వందేమాతరం, శుభోదయం. 6-10 భక్తిరంజని. (హైదరాబాద్ నుండిరిలే) 6-40 ఆంగ్లములోవార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 జానపద గీతాలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-45 హిందీ పాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలితసంగీతం పద్యపఠనం(హైదరాబాద్ నుండి రిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-06 ప్రాంతీయ వార్తలు 6-15వాద్యబృందము 6-25 ప్రసంగం 6-30 పంటసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుపాట 7-30 వార్తాచిత్ర సమీక్ష 7-40 ఈనెల పాట 7-45 లలిత సంగీతం: 8-00 నాటిక మద్రాసు నుండి రిలే) 8-30 చిత్రతరంగిణి: సిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 అమృత వర్షిణి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన. ప్రసార సమాప్తి.


నేడే చూడండి! నేడే చూడండి!!
నవయుగ సినిమ్స్
పట్టుకుంటే వదిలేలు
అప్సర-(లాల్‌దర్వాజ) హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 3.00, 6.15, 9.30
(TRUPIX)

3 రోజులు మాత్రమే
వర్మశ్రీ పిక్చర్స్
"ప్రేమించి చూడు"
దర్శకత్వం: పి. పుల్లయ్య సంగీతం: మాష్టర్ వేణు
వాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రాజశ్రీ, కాంచన, గిరిజ
బసంత్-హైద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30
(LINK)

16 వ సంయుక్త వారం
ఎస్. వి. ఆర్. ఫిల్మ్స్ వారి
చదరంగం
దర్శకత్వం సంగీతం
ఎస్. వి. రంగారావు టి. వి. రాజు
డా॥ ఎస్. వి. రంగారావు, జమున, హరనాథ్, ధూళిపాళ, అంజలీదేవి.
(3 ఆటలు మాత్రమే)
దీపక్ సెలెక్టు వెంకటలక్ష్మి
హైద్రాబాద్ బొల్లారం ఖమ్మంమెట్టు
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30.
—పూర్ణాంజలీస్—

11వ సంయుక్త వారం!
మధ్యనాథం శ్రీ శ్రీ శ్రీ
మర్యాద రామన్న
సాగర్-హైద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30
లక్ష్మి ప్రభాత్ భారత్ టాకీస్
వరంగల్ హైదరాబాద్ మహబూబ్‌నగర్
—వాణీ రిలీజ్
(SKP)

నేడే చూడండి! నేడే చూడండి!!

నవయుగ ఫిల్మ్స్
నమ్మా
నిర్మాతలు సురేష్‌కుమార్ శేషగిరిరావు
రచన ముళ్ళపూడి వెంకటరమణ
దర్శకుడు బాపు
ప్రసిద్ధిలో
దిల్‌షాద్-హైదరాబాద్ అలంకార్-సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 3.15, 6.30, 9.30
శ్రీదుర్గాకళామందిర్ వరంగల్

నేడే చూడండి! నేడే చూడండి!!

శేఖర్ ఫిల్మ్స్
భామావిజయం
గొల్లభామ కథ
దర్శకులు-పి. పుల్లయ్య
ఒకే పర్యాయం
కమల్, రీగల్ నటరాజ్
హైద్రాబాద్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30
మరియు
రామా సుందర్ అశోక్
వరంగల్ ఖమ్మంమెట్టు నిజామాబాద్
—దివ్యదత్త రిలీజ్

జూలై 14 శుక్రవారం ఉ॥ 11 గం॥ల ఆటతో బ్రహ్మాండమైన విడుదల!
హాస్య శృంగార రసప్రధానమైన మహోజ్వల జానపద చిత్రం!
గౌరీ ప్రొడక్షన్స్ సమర్పించు
దేవుని గెలిచిన మానవుడు

డా॥ కాంతారావు, రాజబాబు, మిక్కిలినేని, చలం, వేణుమాధవ్, మోదుకూరి సత్యం, వాణిశ్రీ, శాంతాంజలి, విజయలలిత, సరస్వతి, ఛాయాదేవి, మాలతి తెలు॥
నిర్వహణ దర్శకత్వం సంగీతం
ఎస్. భావనారాయణ హనుమ్సారికృష్ణమూర్తి రాజన్-నాగేంద్ర
ఒకే పర్యాయం
దీపక్ అంజలి సరోజ్
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్
శుక్రవారం 14 నుండి ఆదివారం 16 వరకు రోజూ 4ఆటలు:
11.00, 2.30, 6.00, మరియు 9.30 గంటకు
—పూర్ణా రిలీజ్
(LINK)

నేడే చూడండి!
అజాలాగోపాలాన్ని ఆకర్షిస్తున్న అద్భుతమైన పౌరాణికచిత్రం
"శ్రీకృష్ణ మహిమ"
ప్రముఖ నటీనటులు
సాంకేతిక నిపుణులు సృష్టించిన కళాఖండం

ప్రభాత్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 2.30, 6.00, 9.30
—మేఘదూత్ రిలీజ్
(TRUPIX)